వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 19, నవంబర్, 2022 | 16 పేజీలు

## పౌష్టికాహార లోపాలను సరి చేసేందుకు బాధ్యతతో పనిచేయాలి



అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

16లో..

# వాడిపోతున్న వనాలు



- తెరిచేదెప్పుడు.. ఆహ్లాదం ఆస్వాదించేదెప్పుడు
- నిర్వహణ గాలికి, అధ్వాన్నంగా వనాలు
- పట్టించుకునే వారే కరువు
- ఆహ్లాదానికి దూరంగా వనాలు
- లక్షల సొమ్ము దుర్వినియోగం
- ప్రభుత్వ లక్ష్యానికి అధికారుల నిర్లక్ష్యం

2 లో..

వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త: పల్లెలను దేశానికి పట్టుకొమ్మల్లాగా తీర్చిదిద్దేలా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. పల్లెలన్నీ ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆరోగ్య ఉంటుందని, ఊరుకో పల్లె ప్రకృతి వనాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఈ వనాల్లో పలు రకాల మొక్కలను పెంచి, ఆహ్లాదాన్ని అందించేందుకు నిధులను కేటాయించింది. వీటిని నిర్మాణాలను యుద్ధప్రతిపాదికన పూర్తి చేసినప్పటికి, అధికారుల నిర్లక్ష్యంతో నిర్వహణ గాలికి వదిలారు.

## ఏసిబి వలకు చిక్కిన ఆడిట్ అవినీతి చేపలు








16లో..

- పోలీసు విశ్రాంతి ఉద్యోగి నుండి పద్దెనిమిది వేలు లంచం
- వలపన్ని పట్టుకున్న ఏసిబి అధికారులు
- అవినీతి అధికారుల గుండెల్లో గుబులు రేపిన ఏసిబి దాడులు

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా ఆడిట్ కార్యాలయంలో అసిస్టెంట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న జిన్నారెడ్డి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంటుగా విధులు నిర్వహిస్తున్న కిషోర్ కుమార్‌లు పోలీస్ విశ్రాంతి ఉద్యోగి అయిన మహ్మద్ సలీం పాషా వద్ద 18 వేల రూపాయలు లంచం తీసుకుంటూ శుక్రవారం ఏసిబి అధికారులకు పట్టుబడ్డారు.

## సమస్యలపై గళమెత్తిన కాంగ్రెస్ నాయకులు

- అస్థవస్తంగా మారిన అంతర్గత రోడ్లు
- పట్టించుకోని ఎమ్మెల్యే
- పిసిసి సభ్యులు పెండెం రామానంద్



8లో..

నర్సంపేట, ప్రభాతవార్త నర్సంపేట పట్టణంలో అంతర్గత రోడ్లన్ని అస్థవ్యస్థంగా మారాయని దీంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నప్పటికి స్థానిక ఎమ్మెల్యే ఏమాత్రం పట్టించుకోవడం లేదని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ విమర్శించారు.

## ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుంది



8లో..

జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బజ్జూరి ఉమా పిచ్చిరెడ్డి

కురవి, ప్రభాతవార్త: రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి బజ్జూరి ఉమా పిచ్చిరెడ్డి, ఎంపీపి గుగులోతు పద్మావతి రవినాయక్ అన్నారు.

# వాడిపోతున్న వనాలు

(మొదటి పేజీ తరువాయి..)

దీంతో ప్రతి ఊర్లో ప్రకృతి వనాలకు తాళాలు దర్శనమిస్తున్నాయి. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు కేటాయించి, వనాల నిర్మాణ పనులు చేపట్టారు. కొన్ని గ్రామాల్లో 2 వేల మొక్కలతో, మరి కొన్ని గ్రామాల్లో 4 వేల మొక్కలతో వనాల నిర్మాణం పనులు పూర్తి చేశారు. చిన్న పల్లె ప్రకృతి వనాలకు రూ. 3లక్షలు, పెద్ద వనాలకు రూ.7 లక్షల వరకు వ్యయంతో మొక్కల పెంపకం చేపట్టారు. 2020-21లో ప్రారంభించిన పల్లె ప్రకృతి వనాల్లో పూర్తి స్థాయిలో పలు రకాల మొక్కల పెంచడంతో ఆవికాస్త ఏపుగా పెరిగాయి. కానీ వాటిని ఇప్పటి వరకు స్థానికులు సందర్శించిన దఖాలాలు కనిపించడం లేదు. ఉదయం, సాయంత్రం పూట అందులో వాకింగ్ చేసేందుకు ట్రాక్‌లు నిర్మించడంతో, ఆ మొక్కల నుంచి స్వచ్ఛమైనా గాలి పీల్చుకుంటూ వాకింగ్ చేసే సౌకర్యం కల్పించారు. అంతేకాకుండా వనాల్లో పెరిగిన మొక్కలను సంరక్షించడంలో అధికారులు, పాలకులు నిర్లక్ష్యం వహించడంతో ఎండిపోయే పరిస్థితి నెలకొంది. కొన్ని వనాల్లో మొక్కలు విరిగినప్పటికి పట్టించుకునే వారే కరువయ్యారు. వాటి స్థానంలో కొత్తవి నాటే పరిస్థితి లేకుండా పోయింది. పాలకుల నిర్లక్ష్యంతో పాటు అధికారులు దాని నిర్వహణను మాత్రం గాలికి వదిలారు. ఒకటి, రెండు చోట్ల మాత్రమే వనాలు ప్రజలకు అందుబాటులో ఉంటూ తాళాలు తీసి ఉంటున్నాయి. మిగితా వనాలు ప్రజలకు ఆహ్లాదాన్ని అందించకుండా అమడదూరంలో ఉన్నాయి. రెండేళ్ల పాటు ఈజీఎస్ అధికారులు నిర్వహణ బాధ్యతలు తీసుకోని, ప్రస్తుతం పంచాయతీలకు అప్పగించడంతో వాటిని నిర్వహణ భారం మాత్రం గాలికి వదిలారు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వం లక్ష్యం కాస్త నీరుగారిపోతుంది. ఇప్పటికైనా పల్లె ప్రకృతి వనాల తాళాలు తీసి, స్థానికులకు అందుబాటులో తీసుకరావాలనీ స్థానికులు కోరుతున్నారు.

## ఏసిబి వలకు చిక్కిన ఆడిట్ అవినీతి చేపలు

(మొదటి పేజీ తరువాయి..)

అయితే ముందుగానే ఈ ఇద్దరు ఆడిట్ అధికారులు 25 వేలు ఇవ్వాలని డిమాండు చేశారు. అందుకు బాధితుడు సలీం పాషా 18 వేలు ఇచ్చేందుకు అంగీకరించగా జిల్లా కేంద్రంలోని సర్వేపల్లి రాధాకృష్ణ సెంటర్ సమీపంలో ఉన్న ఆడిట్ కార్యాలయానికి సలీం పాషా వచ్చి ఆడిట్ అధికారులు అడిగినంత ఇస్తున్న క్రమంలో అక్కడే మాటు వేసి ఉన్న ఏసిబి అధికారులు వెంటనే వారిని పట్టుకొని అదుపులోకి తీసుకొని జిల్లా ఆడిట్ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. అయితే గతంలో కూడా జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయంతో పాటు, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ కార్యాలయంలో, మరికొన్ని కార్యాలయాలలో ఏసిబి దాడులకు అవినీతి అధికారులు పట్టుబడ్డారు. దీంతో ఇలాంటి సంఘటనలపై జిల్లాలోని ప్రభుత్వాధికారులు బెంబేలెత్తుతున్నారు. అనంతరం ఏసిబి డిఎస్పీ సుదర్శన్ మాట్లాడుతూ పనుల కోసం వచ్చిన వారి నుండి డబ్బులు లంచం రూపంలో తీసుకోవడం నేరమని, జిల్లా ఆడిట్ కార్యాలయంలో అవినీతికి పాల్పడుతున్న శ్రీనివాస్, కిషోర్ కుమార్‌లను విచారించి కేసు నమోదు చేసి రిమాండుకు తరలిస్తామని పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

కార్పొరేషన్ ప్రభాతవార్త :

స్వాతంత్ర సమరయోధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుపల్లి లక్ష్మయ్య(80) ఇటీవల మరణించడంతో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఖమ్మం నగర మాజీ కార్పొరేటర్ వడ్డె బోయిన నర్సింహారావులు మృతిని కుటుంబాన్ని పరామర్శించారు. శుక్రవారం మృతుని నివాసానికి వెళ్ళి లక్ష్మయ్య చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మడుపల్లి లక్ష్మయ్య అకాల మరణం చింతకాని మండల కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి ఆహార్నిశలు కష్టపడేవారని అన్నారు. సంతాపం తెలిపిన వారిలో నాయకులు వి రామేశ్వర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్,బండి శీను, మడుపల్లి నాగేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.



## 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటారు

**-జిల్లా కలెక్టర్ అనుదీప్**

**-ప్రభుత్వ వైద్యశాలలో ఎన్‌సిడి సెంటర్ ప్రారంభం**



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ శుక్రవారం సందర్శించారు. వైద్యశాలలో ఏర్పాటు చేసిన ఎన్‌సిడి సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం వైద్యశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇటీవల ఈ వైద్యశాలకు నూతనంగా ఐదుగురు వైద్యులను నియమించడంతో ఈ వైద్యశాలను ప్రత్యేకించి సందర్శించి డాక్టర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా బూర్గంపహాడ్ ప్రభుత్వ వైద్యాశలకు నూతనంగా ఐదుగురు వైద్యులను అప్పటికే ఉన్న ఇద్దరు వైద్యలతో కలిపి ఏడు మంది వైద్యులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ నవీన్ ద్వారా వైద్యశాలకు సంబంధించి పలు మౌలిక వసతులు అయినటువంటి వాటిని కాగిత రూపంలో తీసుకున్నారు. రోగులకు సరిపడా బెడ్లు లేవని వైద్యశాలను ఆధునికరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఆపరేషన్ థియేటర్ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి అనిన రకాల ఆపరేషన్లు చేసేలా చూడాలని డిసిహెచ్‌ఎస్‌ను కోరారు. ఓపి గది త్రి ఫేస్ కరెంటు ఆపరేషన్ థియేటర్లో ఎయిర్ కండిషన్ వంటి పలు సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అలాగే మిగిలిన వసతులకు సంబంధించి నిధులను సమకూర్చి త్వరితగతిన పనులను పూర్తి చేయించాలని డిసిహెచ్‌ఎస్ రవికుమార్‌ను ఆదేశించారు. అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు వైద్యులు అందుబాటులో ఉన్నందున మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్యశాలలో రోగులకు మంచి భోజనం అందించాలని డాక్టర్లకు సూచించారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక గ్రామపంచాయతీ వైద్యులకు టాయిలెట్ల్ ఏర్పాటు చేసేందుకు సిద్ధంంగా ఉన్నారని తెలిపారు. వైద్యశాలలో ప్రసూతి సేవలు అందించేందుకు గైనకాలజిస్ట్‌ను నియమించేలా చర్యలు తీసుకోవాలని డిసిహెచ్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సరిపూర్ స్వప్న, తహాసీల్దార్ భగవాన్‌రెడ్డి, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో మెనూ క్రమం తప్పకుండా పాటించాలి

**-వచ్చిన ఫిర్యాదులు నిజం అయితే కఠిన చర్యలు తప్పవు**

**-గర్భిణీలకు సాధారణ ప్రసవం జరిగేలా చూడాలి**

**-జిల్లా కలెక్టర్ అనుదీప్**



*భద్రాచలం ప్రభాతవార్త :*

భద్రాచలంలోని ఏరియా హాస్పటల్‌కి వచ్చే రోగులకు వైద్యం ఎంత ముఖ్యమో వారికి మెనూ ప్రకారం తప్పనిసరిగా పౌష్టికరమైన ఆహారం అందే విధంగా సంబంధిత వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఏమైనా ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులకు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం



జిల్లా కలెక్టర్ అనుదీప్ సంబంధిత వైద్యాధికారులకు ఆదేశించారు. శుక్రవారం భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మిక తనిఖీ చేసి కొత్తగా నిర్మిస్తున్న వంటగది షెడ్ పనులు త్వరగా ప్రారంభించాలని అనంతరం ఎన్సీడీ గది సంక్రమించని వ్యాధులు సంబంధించిన గదిని ప్రారంభించి, ఆస్పత్రిలోని ప్రతి వార్డును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం వంటశాల నిర్మాణం అయ్యేవరకు, పాత క్యాంటీన్‌ని ఉపయోగించుకోవాలని కొత్తగా నిర్మిస్తున్న మార్చురీ గదిని పరిశీలించి అన్ని రకాల సౌకర్యాలు ఉండేలా చూడాలని, అనంతరం రక్తనిధి కేంద్రాన్ని పరిశీలించి అవసరమైన రోగులకు రక్తం అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత వైద్యాధికారులకు సూచించారు. అనంతరం ఆసుపత్రిలోని సమావేశ మందిరంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి రవిబాబు సంబంధిత వైద్యాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతంలో ఉన్న ఏరియా ఆసుపత్రిలో మూడు రాష్ట్రాలకు సంబంధించిన నిరుపేదలైన గిరిజనులతో పాటు ప్రజలు వస్తూ ఉంటారని ప్రత్యేకించి డెలివరీలకు వచ్చే మహిళలకు నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలని కానీ ఇక్కడ పరిస్థితులు చాలా వేరుగా ఉన్నాయని, పీహెచ్‌సీలో ఎక్కువ శాతం నార్మల్ డెలివరీ అవుతున్నాయని కానీ ఏరియా ఆసుపత్రిలో మాత్రం సక్రమంగా జరగడం లేదని ఇటువంటి పొరపాట్లు ఇకముందు జరగకుండా చూడాలని, అవసరమైతే సంబంధిత గౌనకాలజిస్టులను నియమించుకోవాలని అంతేకానీ పాత పద్ధతులను అవలంబించకుండా ప్రస్తుతం నడుస్తున్న విధానాలను పాటించాలని అన్నారు. అలాగే డాక్టర్లకు ప్రతినేల వేతనాలు అందే విధంగా చూడాలని, డాక్టర్లు ప్రతినెల వారికి సంబంధించిన రొపోర్టుసకాలంలో అందజేయాలని డాక్టర్ల అందించిన రిపోర్టును వెంటనే సంబంధిత పరవేక్షకుడు వారి యొక్క వేతనాలు గనక చేయకపోతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని, అలాగే ఆరోగ్యశ్రీలో అన్ని రకాల వైద్యాలకు సంబంధించిన టార్గెట్ సంబంధిత వైద్యాధికారులు అందించాలని, ఈ ఏరియా ఆసుపత్రికి రేడియాలజిస్ట్ తప్పనిసరి త్వరలో ఆ పోస్టు కూడా భర్తీ చేయడానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని, ఏజెన్సీ ఏరియాలో పనిచేసే డాక్టర్లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, ప్రతి డాక్టరు అందుబాటులో ఉండే నిరుపేదలైన గిరిజనులకు వైద్యం చేసి వారి ప్రాణాలకు భద్రత కల్పించాలని అన్నారు. ఆస్పత్రిలో శానిటేషన్ పరంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎప్పటికప్పుడు శానిటేషన్ సంబంధించి శుభ్రత అనేది సంబంధిత కాంట్రాక్టర్ పర్యవేక్షించి సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, ఆసపత్రులకు సంబంధించిన ఏమైనా మరమ్మత్తులు ఉంటే డిసెంబర్ 15 నాటికి పూర్తి కావాలని, ఏజెన్సీ ఏరియాలో పనిచేసే డాక్టర్ల యొక్క వేతనాలు ఆగకుండా చూసి పేద ప్రజలకు తప్పనిసరిగా వైద్యం అందేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, డాక్టర్లు రాజశేఖర్‌రెడ్డి, కౌలాస్ మోహన్‌రెడ్డి, దేవిశ్రీ, గైనకాలజిస్టులు హిమజ, నవ్య, టిఎస్ఎంఐడిసిఏఈ సలీం, ఐటిడిఏ ఇంజనీరింగ్ విభాగం ఏఈలు హరీష్, శ్రీనివాస్, భద్రాచలం తహాసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, సంబంధిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డీవోగా బాధ్యతలు చేపట్టిన ఆర్.రత్నకళ్యాణి

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీవో)గా ఆర్.రత్నకళ్యాణి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనం చేసుకున్నారు. అదేవిధంగా భద్రాచలం ఇంచార్జ్ సబ్‌కలెక్టర్ మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా జాయింట్‌కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి బుకే అందజేశారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. భద్రాచలం డివిజన్ పరిధిలోని రెవెన్యూ సమస్యలతో పరిష్కర దిశగా కృషిచేస్తామని అన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

*చెన్నారావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త*



మండల కేంద్రం చెన్నారావుపేటలో బాధిత కుటుంబాన్ని టిఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. చెన్నారావుపేటకు చెందిన మర్రిపెద్ద మల్లయ్య గురువారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట జడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, కుసుమ నరేందర్, జున్నుతుల మహేందర్‌రెడ్డి, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ భద్రకాళిని వెంటనే సస్పెండ్ చేయాలి

*నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త*



విద్యార్థిని వేధించిన సాంఘీక సంక్షేమ గురుకుల డిగ్రీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ భద్రకాళిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థి నాయకులు బొట్ల నరేష్ గుర్రం అజయ్, దిడ్డి ప్రార్థసారథి, కట్ల రాజశేఖర్, కళ్లెపెల్లి ప్రణయ్‌దీప్, వెంకటరమణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ క్యాస్ట్ కులాలను గురుకుల పాఠశాలలో నాణ్యతమైన విద్య అందించే లక్ష్యంగా గురుకుల పాఠశాల ఏర్పాటు చేస్తే అందులో పనిచేస్తున్న అగ్రవర్ణాల ప్రిన్సిపాల్ విద్యార్థిని మానసికంగా వేధించి ఆత మృహత్య చేసుకోవడానికి కారణమైన ప్రిన్సిపాల్ ఇట్టి విషయాన్ని పక్కదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్న ఉపాధ్యాయ బృందం షెడ్యూల్ కులాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా విద్యార్థుల కోసం సపరేట్గా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే ఆ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం విద్యార్థులను అనునిత్యం వేధిస్తే జా ్ఞనేశ్వరి అనే డిగ్రీ కళాశాల విద్యార్థిని మందు తాగి ప్రాణాపాయ స్థితిలో నర్సంపేట ప్రైవేటు ఆసుపత్రిలో చికిత ్స పొందుతూ ఉన్నారు. ఇట్టి విషయంపై సంబంధిత గురుకులాల కార్యదర్శి డాక్టర్ రొనాల్డ్ రాస్ సార్ తక్షణమే స్పందించి విద్యార్థినికి మానసికంగా వేదింపులకు గురి చేసిన వరంగల్ సాంఘీక సంక్షేమ డిగ్రీ కళాశాల వేస్ట్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, శ్రీకాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయంలో ప్రత్యేక పూజలు

### గ్రంధాలయ చైర్మన్ శ్రీ అజీజ్ ఖాన్

*వరంగల్ నవంబర్18 ప్రభాతవార్త:*



ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం సరస్వతి పూజా హోమం అనంతరం నగరంలోని ప్రముఖులచే కవిసమ్మేళనం నిర్వహించినట్లు గ్రంధాలయ చైర్మన్ శ్రీ అజీజ్ ఖాన్ తెలిపారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఓరుగల్లు కవులకు కళాకారులకు పుట్టినిల్లని, కవులు వారి రచనలతో బావాల్ని స్పష్టంగా సమాజానికి వ్యక్తీకరిస్తారని, ఎండి సిరాజుద్దీన్ ఆద్వర్యంలో నగరంలోని ఇరువై మంది కవులు వారి కవితలను వినిపించారని వినిపించిన కవితలు ఆలోచింప జేసేల ఉన్నాయని ప్రతి సంవత్సరం నఆరోత్సవాల్లో భాగంగా సామాజిక కార్యక్రమాలు నిర్వహిసున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రంధాలయ కార్యదర్శి పద్మజ, లైబ్రెరియన్ కరుణ కుమారి, సామాజిక వేత్తలు నిమ్మల శ్రీనివాస్, సాగంటి మంజుల, ఎంవిఎం చారి, వల్స పైడి, గల్షన్, సయ్యద్, అక్బర్, నికిల్, తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి బావిని ఆక్రమిస్తున్నారంటూ ఫిర్యాదు

*చెన్నారావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త*



గ్రామ స్తులందరికి సంబందించిన త్రాగునీటి బావి స్థలాన్ని ఆక్రించు కుంటున్నారని మండలంలోని పాతముగ్ధంపురం గ్రామ కాలనీవాసులు పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. గ్రామంలోని కాలనీలో గత కొద్దకిలం క్రింద నిర్మించబడ్డ బావిపైనే తాము ఆధారపడి ఉన్నామన్నారు. అలాంటి భావి క్రమేణ నిరూపయోగంగా మారిందన్నారు. అట్టి బావిపై కన్నేసిన సుంకరి నర్సయ్య అనే వ్యక్తి పూడ్చి వేసి స్థలాన్ని ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారన్నారు. దీనిపై పోలీసులు, అధికారులు, స్పందించి విచారణ చేపట్టి బాద్యులపై చర్యలు చేపట్టి స్థలాన్ని కాపాడాలన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో గ్రామ ఉపసర్పంచ్ మేకల సదయ్య, కులపెద్ద మేకల పెద్దస్వామి, జన్ను సాంబయ్య, జన్ను బాబు తదితరులు ఉన్నారు.

## సైకిల్‌పై నుంచి పడి వృద్దుడు మృతి

*నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు సైకిల్‌పై నుండి పడి ఓ వృద్దుడు మృతిచెందిన సంఘటన నర్సంపేట శివారు ప్రధాన రహదారి పక్కన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. చలపర్తి గ్రామానికి చెందిన అనగోని చంద్రమౌళి(62) అనే వృద్దుడు లక్నెపెల్లి గ్రామశివారు వరంగల్ ప్రధాన రహదారి ఏరియాలో ఉన్న వరి పొలం వద్దకు పోయి తిరిగి సైకిల్‌పై ఇంటికి వస్తున్న క్రమంలో ప్రమాధవశాత్తు రోడ్డు పక్కన పడ్డాడు తలకు తీవ్రంగా గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

*దుగ్గొండి, నవంబర్ 18, ప్రభాతవార్త*



గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న మల్టీ పర్సప్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ బోల్ల కొమురయ్య అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాల్గో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 26న నాగూర్ కర్నూల్‌లో జరిగే బహిరంగ సభకు అందరు హాజరుకావాలన్నారు. గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కనీస వేతనం రూపాయలు 26వేలు ఇవ్వాలన్నారు. అర్హులైన వారికి పదోన్నతులు ఇవ్వాలన్నారు. జీవో 51ని రద్దు చేయాలన్నారు. ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగోజు బ్రహ్మాచారి, ఆగాజి, కొండబత్తుల కృష్ణమూర్తి, సంకెళ్ల స్వామి, శ్రీరామోజు బిక్షపతి, పుట్టపాక రాజేందర్, ముసుకు రాజు, గద్దెల రవి, తాటికాయల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దైవ దర్శనానికి వెల్తే ఇల్లు గుల్లా

*హసన్‌పర్తి నవంబర్18 ప్రబాతవార్త:*

నగంలోని 66వ డివిజన్ హసన్‌పర్తికి చెందిన టిఆర్ఎస్ పార్టీకి చెందిన డివిజన్ అధ్యక్షుడు లిక్కర్ వ్యాపారి అధికార పార్టీకి చెందిన పావుశెట్టి శ్రీధర్ ఇంట్లో శుక్రవారం దొంగలు పడి 17తులాల బంగారం, లక్ష రూపాయలు నగదు తీసుకెల్లినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం కుటుంబంతో కలిసి యాదగిరి లక్ష్మినరసింహ స్వామి దర్శనానికి వెల్లామని తాము లేనిది చూసి దొంగతనానికి పాల్పడి ఉంటారని ఇంట్లో కిరాయికి ఉంటున్న వ్యక్తులు సమాచారం ఇచ్చారని అన్నారు. తాము వెంటనే తిరిగా వచ్చి ఇంటిని పరిశీలించి పూర్తి నిర్ధారనకు వచ్చాకే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. సిన్యాదు స్వీకరించిన కెయుసి పోసులు కేసు నమోదు చేసకుని ఘలనా స్థలానికి చేరుకుని సిసి పుటేజి ఆధారంగా దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.




## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ హరి రమాదేవి

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*



మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సరోగసీ బోర్డు సభ్యురాలు డాక్టర్ హరి రమాదేవి ఆయన నివాసానికి వెళ్లి పూలమొక్కను ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హరి రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాధంలో ఒకరికి తీవ్ర గాయాలు

### - రెండు బస్సులు డీ

### - ఊపిరిపీల్చుకున్న ప్రయాణికులు

*దుగ్గొండి, నవంబర్ 18, ప్రభాతవార్త*



నర్సంపేట వరంగల్ ప్రధాన రహదారి గిర్నిబావి సమీపంలో రైతు ద్విచక్రవాహనంపై పత్తిబస్తాలు వేసుకొని వెళుతుండగా రెండు బస్సులు డీకొని రైతుకు తీవ్రగాయాలైన సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి ప్రభాకర్ తన పంట చేనులో పండించిన పత్తి బస్తాలను ద్విచక్ర వాహనంపై ఇంటికి తీసుకెళ్తున్న క్రమంలో జరిగిన ప్రమాధంలో ప్రభాకర్‌కు తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ ప్రమాధ సంఘటనలో రెండు బస్సులు డీకొనడంతో ప్రయాణికులు ప్రమాధం నుంచి తప్పించుకొని ఊపిరి పీల్చుకున్నారు. గాయపడ్డ ప్రభాకర్‌ను నర్సంపేట బిజెపి నాయకులు గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి స్పందించి క్షతగాత్రున్ని వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరళించారు. దుగ్గొండి పోలీసులు పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారన్నారు.

## ధర్మపురి అరవింద్ ఇంటిపై దాడి అమానుషం

*దుగ్గొండి, నవంబర్ 18, ప్రభాతవార్త*



నిజామాబాద్ బిజెపి పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఇంటిపై దాడి చేయడం అమానుషమని బిజెవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంచాల సతీష్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ఇంట్లోకి చొరబడి ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు. ధర్మపురి అరవింద్ ఇంటిపై దాడిని ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి దాడులు సరైనవి కావన్నారు. ఇలాంటి దాడులు మళ్లి చేస్తే ప్రతి దాడులు చేస్తామన్నారు.

## బ్యాటరీ బైక్స్ షోరూంలో అగ్నిప్రమాదం

*జనగామ, నవంబరు18 ప్రభాతవార్త :*




జనగామ పట్టణంలోని బ్యాటరీ బైక్స్ షోరూంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక శివబాలాజీ షోరూంలో బ్యాటరీ బైకులకు చార్జింగ్ పెట్టగా షార్ట్‌సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు సమాచారం ఈ ఘటనలో మూడు బైక్‌లు పూర్తిగా కాలిపోయాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది మంటలను ఆర్పివేశారు.

పరకాల వార్త

## కులవృత్తులను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

పర్వతగిరి, నవంబర్ 18, ప్రభాతవార్త



కులవృత్తులను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ గట్టిగ సుష్మా మహేష్‌లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించిన చేప పిల్లలను ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు చింత నెక్కొండ గ్రామంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ముదిరాజ్‌ల సంక్షేమమే ధ్యేయంగా చేప పిల్లలను ప్రతి చెరువులో విడి వారి యొక్క ఆదాయాన్ని పెంచేందుకు వారు ఆర్థికంగా బలపడేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో మత్స్య సంపద పెరగడంతో పాటు ముదిరాజ్‌ల విక్రయాలు జోరందుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సుభాషిని వాసు, ముదిరాజ్ కుల పెద్దలు ఇద్దాం నాగార్జున, భువనగిరి శేఖర్, కుల అధ్యక్షుడు ముధురమైన యాకయ్య, కార్యదర్శి ఇద్దాం చిన్నరాజు, యుద్ధం వెంకన్న, నారాయణ, రాములు, పెద్ద వెంకన్న, మాజీ అధ్యక్షుడు బాలయ్య, యాకయ్య, ఎల్లయ్య, రామస్వామి, కుల పెద్దలు పాల్గొన్నారు.

## గరంగరంగా మండల సర్వ సభ్య సమావేశం

**సభకు గైర్హాజరైన అధికారులపై ఎంపిపి సమ్మిరెడ్డి ఆగ్రహం**

**మండల అభివృద్ధిలో అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు**

వేలేర్ నవంబర్18 ప్రభాతవార్త:

మండల సర్వ సభ్య సమావేశంకు గైర్హాజరై అభివృద్ధిలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎంపిపి సమ్మిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలేర మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం గరంగరంగా కొనసాగింది. ఈ సమావేశానికి కొందరు అధికారులు గైర్హాజరు కావడంతో అసహనం వ్యక్తం చేశారు. సర్వ సభ్య సమావేశానికి హాజరు కాకపోతే, ప్రజా సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ఇలా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉన్నతాధికారులు దృష్టికి ఫిర్యాదు చేయాల్సి వస్తుతందని హెచ్చరించారు. సమావేశానికి హాజరైన అధికారులు సంతాకాలు పెట్టి ఫోన్లు మాట్లాడుతూ కాలక్షేపం చేయడం సరైన పద్దతి కాదని చిత్త శుద్దితో విధులు నిర్వహించి మండల అభివృద్దిపై దృష్టి సారించాలని అన్నారు. మిషన్ భగీరధ ఎఈ తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు నీటి ఎద్దడిని వివరించారు. వ్యవసాయ ప్రగతిని ఎవో పద్మ చదివి వినిపించారు. రానున్న రబీ సాగుకు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడానికి ఎఈవోలు అందుబాటులో ఉంటారని గ్రామాల్లోని ఉర చెరువుల్లో భూములు కబ్జాకు గురి అవుతున్నాయని అధికారులను హెచ్చరించారు. నీటి ముంపు ప్రాంతాలను సర్వే చేసి హద్దులు నిర్మించాలని సంబందిత అధికారులకు సూచించారు. మండలంలోని బెల్ట్ షాపుల నిర్వాహన విచ్చల విడిగా జరుగుతుందని ఎక్సైజ్ శాఖ అధికారులు సర్వ సభ్య సమావేశానికి రాకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి చాడ సరిత, వైస్ ఎంపిపి సంపత్, ఎంపిడివో రవిందర్, కో ఆప్షన్ సభ్యులు జానీ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మాధవరెడ్డి, ఎంపడివో రవందర్, వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పర్వతగిరి, నవంబర్ 18, ప్రభాతవార్త



మండలంలోని రావూర్, కల్లెడ గ్రామాల్లో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ మేరకు వైస్ ఎంపిపి ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌లు బండి సంతోష్, సంపెల్లి శోభ పరమేశ్వర్‌రావులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ తెరాసా వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్దన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు కేంద్రాన్ని ప్రారంభించామని, రైతులు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. రైతులకు తెలంగాణ ప్రభుత్వం 24 గంటలు కరెంటు ఉచితంగా ఇస్తుందని అన్నారు. మొదటి రకం వరి ధాన్యానికి రూ.2060, రెండవ రకానికి రూ.2040 చొప్పున ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాల్లో వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అమ్మిలాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు గడ్డి యాకయ్య, నోముల రమేష్, డైరెక్టర్ లక్ష్మీనారాయణ, విజయ, సారయ్య, లచ్చయ, శ్రీను, సంపత్, వార్డు సభ్యులు మహిళ ప్రజా ప్రతినిధులు, గ్రామ మహిళ సంఘాలు, ముఖ్య కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రైతును రాజును చేయడమే సీఎం కేసిఆర్ లక్ష్యం

**- ఎంపిపి జినుగు అనిమిరెడ్డి**

రాయపర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త



రైతును రాజును చేయడమే సీఎం కేసిఆర్ లక్ష్యమని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జేతురాంతండా బంధనపల్లి, కొత్తూరు, రాగన్నగూడెం, గట్టికల్లు గ్రామాలలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వానాకలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులు పండించిన పత్తి గింజకు మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని అన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసిఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వెల్లడించారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచితంగా కరెంట్ ఇస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, తెరాస మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నరసింహానాయక్, రైతుబంధు మండల అధ్యక్షులు ఆకుల సురేందర్‌రావు, ఎంపిడివో జి.కిషన్, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు అయిత రాంచందర్, రైతుబంధు జిల్లా డైరెక్టర్ మాదాటి సుదర్శన్‌రెడ్డి, వర్దన్నపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు తక్కలపల్లి రవీందర్‌రావు, ఎండి ఉస్మాన్, దొమ్మటి సుభాష్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.అఫ్రఫ్‌పాషా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, టీబీ సెల్ మండల అధ్యక్షులు చెవ్వ కాశీనాథం, జిల్లా మహిళా నాయకురాలు కాంచనపెల్లి వనజారాని, మండల ఉపాధ్యక్షురాలు నరికొండ నవల, కంది ప్రభాకర్, నరికొండ యాకుబ్‌రెడ్డి, శ్రీనివాసరావు, రైతు కోఆర్డినేటర్లు సీసీలు ఏఈవోలు మహిళలు పాల్గొన్నారు.

## ఎంపి ధర్మపురి అరవింద్ ఇంటిపై దాడి చేయడం సిగ్గు చేటు



రాయపర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త

బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ గుండాలు దాడి చేయడం సిగ్గుచేటని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపర్తి మండలం కేంద్రములోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు వడ్లకొండ రవి ఆధ్వర్యంలో విలేకరుల సమీవేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రములో అవినీతి, నియంత, నియంతృత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. ప్రజాస్వామ్యబద్దంగా ఎన్నుకోబడిన బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై దాడికి పాల్పడిన టిఆర్ఎస్ గుండాలు తైతక్క కల్వకుంట్ల కవిత అనుచరులు ఇంట్లో మహిళలు ఉన్న సందర్భములో ఇంట్లోకి చొచ్చుకొని పోయి ఇంట్లో ఉన్న ఫర్నిచర్ ఇతర వస్తువులు పగులగొట్టి ఇంట్లో ఉన్న భగవంతుడి విగ్రహాలు సైతం పగులగొట్టి శునక ఆనందం పొందుతున్నారని అన్నారు. ఎంపి అరవింద్ కల్వకుంట్ల కవిత అవినీతి లిక్కర్ స్కాం మీద స్పందించినందుకు ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడడం సిగ్గు చేటని అన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ తన కుమార్తెను స్కాంలో జైలుకు వెళ్లకుండా ఉండాలి అని చెప్పి బిజెపి మీద అనవసరపు మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. అరవింద్ ఇంటి మీద దాడికి పాల్పడిన గుండాలను అరెస్టులు చేసి శిక్షించాలని, లేని పక్షములో రాష్ట్ర బిజెపి శాఖ ఆధ్వర యంలో పెద్ద ఎత్తున నిరసనలు తెపుతున్నామని హెచ్చరించారు. ఈ వర్దన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, బిజెపి పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి, బిజెవైఎం మండల అధ్యక్షులు రాపాక ప్రశాంత్, బిజెవైఎం ఉపాధ్యక్షులు కొలుకొండా ప్రశాంత్, కార్యదర్శి కొమ్ము ప్రకాష్, నాయకులు మహేందర్, రగుపతి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలి

## -ఐదు లక్షల కార్మికులతో డిల్లీ ముట్టడి
## -మున్సిపల్ కార్మికులు సాయిబాబు పిలుపు
## - భారీ ప్రదర్శన

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*
ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు ఆలిండియా ఉపాధ్యక్షులు సాయిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని పబ్లిక్ గార్డెన్లోఓ నేరెళ్ల వేణుమాదవ్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కార్మికులు, ఉద్యోగుల యూనియన్ 4వ రాష్ట్ర మహాసభల్లో భాగంగా భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభకు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జనగామ రాజమల్లు సభాధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సాయిబాబు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఐదు లక్షల కార్మికులతో త్వరలోనే ఢిల్లీని ముట్టడించినట్లు తెలిపారు. శ్రమ జీవులు, కార్మికుల మాట వినకపోతే ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వానికి ఘోరి కడుతామని హెచ్చరించారు. కాలానికి ముందే పరిగెత్తే మున్సిపల్ కార్మికుల హక్కులను పరిరక్షించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్, స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాలను గ్రేడ్ల కోసం, అవార్డుల కోసం అమలు చేస్తూ మున్సిపల్ కార్మికుల శ్రమను దోచుకుంటుందన్నారు. కేంద్రంలోని ప్రధాని మోది మనువాద సిద్ధాంతాలను అమలు చేస్తున్నారన్నారు. పారిశుద్ధ్య పనులు చేసేవారు వారి తాత, ముత్తాలు పాపాలు చేసినందుకే ప్రాయశ్చిత్తంగా ఈ పనులు చేస్తున్నారని చెబుతున్నారన్నారు. 8గంటల పని విధానాన్ని పోరాడి సాధించుకుంటే ఇప్పుడు మళ్లీ 12గంటల పనిని చేయిస్తున్నారన్నారు. బ్రిటీషు ప్రభుత్వంపై పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రభుత్వం కార్మికుల హక్కులను నిర్వీర్యం చేస్తూ 4 కార్మిక కోడ్‌లుగా విభజించి పని భద్రత లేకుండా, 8గంటల పనిదినం, సమ్మెలు చేసే హక్కులు లేకుండా కార్మికులను అణిచివేస్తున్నాయన్నారు. చివరకు అగ్నివీర్ వంటి పథకాలతో సైన్యంలోనూ బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ ప్రారంభించిందన్నారు. మోదీ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. రైల్వేలు, విమానాలు, బొగ్గు గనులు, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్న మోదీకి బుద్ధి చెప్పాలన్నారు. మతం, కులం పేరిట కార్మికుల మధ్య బిజెపి ప్రభుత్వం చిచ్చు పెడుతుందన్నారు. కార్మికుల మధ్యం వైరం సృష్టించి అధికారం కాపాడుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. రాజ్యాంగంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు ఉన్నాయన్నారు. మహిళలు ప్రసవిస్తే వినియోగించుకోవడానికి ప్రసూతి ప్రయోజన చట్టం ఉందన్నారు. ఈ చట్టాన్ని ఇప్పటికీ అమలు చేయడం లేదన్నారు. అడుగడుగున దగా, మోసం, అన్యాయం చేస్తున్నారన్నారు. మున్సిపల్ కార్మికులకు పనిభద్రత కల్పించాలని డిమాండ్ చేస్తే పట్టించుకోవడం లేదన్నారు. కరోసా సమయంలో అందరు భయడపి ఇండ్లల్లో వుంటే ప్రాణాలను ఫణంగా పెట్టి మారీ మున్సిపల్ కార్మికులు




రోడ్డుపైకి వచ్చి పనిచేశారన్నారు. మున్సిపల్ కార్మికులకు పనిభద్రత కల్పించాలని డిమాండ్ చేస్తే పట్టించుకోవడం లేదన్నారు. కరోనా సమయంలో అందరు భయపడి ఇండ్లల్లో ఉంటే ప్రాణాలను ఫణంగా పెట్టి మరీ మున్సిపల్ కార్మికులు రోడ్డుపైకి వచ్కి పనిచేశారన్నారు. రక్తాన్ని చమటగా మార్చి మండుటెండలో ఎముకలు కొరికే చలిలో సైతం పనిచేస్తున్నారన్నారు. ఏదైన ప్రమాదం జరిగి మున్సిపల్ కార్మికులు చనిపోతే చనిపోయిన కుక్కల మాదిరిగా ఈడ్చి పారేస్తారా? అని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికులు ఏమన్నా గొంతెమ్మ కోర్కెలు కోరుతున్నారా? అని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికులను ఆధునిక బానిసలుగా ఈ ప్రభుత్వాలు చూస్తున్నాయన్నారు. మోది ప్రధాని కాకముందు వంట గ్యాస్ ధర రూ.376 ఉంటే ఇప్పుడు రూ. 900 పై చిలుకు పెరిగిందన్నారు. జీఎస్టీ రూపేణా వేల కోట్లను వసూలు చేస్తున్న మోది ప్రభుత్వం కేవలం సంపన్నులకు రుణాలు ఇవ్వడానికే ఈ నిధులను వినియోగిస్తుందన్నారు. రాజ్యాంగం జీవించే హక్కును కల్పించిందని, ఈ హక్కును అమలు చేయాలన్నారు. జీవించే హక్కు అమలు చేయాలంటే తినడానికి తిండి ఉండాలన్నారు. ప్రావిడెండ్ ఫండ్ ఈఎస్ఎస్ఐ చట్టాలను అమలు చేయాలంటున్నామన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ నూతన రిజిస్టార్‌గా శ్రీనివాసరావు

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*
కాకతీయ యూనివర్సిటి నూతన రిజిస్టార్ నియమకమైన ప్రొఫేసర్ శ్రీనివాసరావుకు కాకతీయ విశ్వవిద్యాలయం పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రిజిస్టార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు సానుకూల దృక్పథంతో పరిశీలిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు వై.రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవజీనాయక్, ఉపాధ్యక్షులు నాగేశ్వర్‌రావు, కార్యదర్శి డాక్టర్ ఎన్ స్వాతి, డాక్టర్



తిరునాహరి శేషు, డాక్టర్ కేవిఎస్ నరేందర్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ నివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు18 ప్రభాతవార్త :*
దేశవ్యాప్తంగా యూనివర్శిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ యూనివర్శిటీ, కాలేజ్ టీచర్స్ ఆర్గనైజేషన్ నాయకులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్ అన్నారు. గత మూడు రోజులపాటు దేశవ్యాప్తంగా యూనివర్శిటీలలోజరుగుతున్న ధర్నా కార్యక్రమం నేటితో ముగిసిందన్నారు. యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టర్ అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆశీర్వాదం, డాక్టర్ గడ్డం కృష్ణ, డాక్టర్ రాజ్‌కుమార్, ఆర్‌డి.ప్రసాద్, డాక్టర్ నాగయ్య, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ సంగీత్‌కుమార్, డాక్టర్ భాగ్య, డాక్టర్ వెంకటేశ్వర్లు శశిధర్, డాక్టర్ రాధిక, చందులాల్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సునీత, డాక్టర్ బ్రహ్మయ్య, డాక్టర్ మంతిని శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు పథకాలు

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు18 ప్రభాతవార్త :*
కేయూ క్యాంపస్‌లో ఈనెల 16, 17తేదీల్లో నిర్వహించిన అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ క్రీడాపోటీలలో హన్మకొండ సుబేదారిలో కేయూ ఆర్ట్స్ సైన్స్ కళాశాలకు చెందిన విద్యార్థులు శివసాయి, దేవా, సాకేత్, గణేష్ 4 /100 మీటర్ల రిలేలో వెండి పథకాలు, అదేవధంగా పదివేల మీటర్లలో ఈ రోహిత్ కాంస్యపథకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హన్మంతు, కళాశాల సహాయ రిజిస్ట్రార్ కిష్టయ్య, క్రీడా విభాగం అధ్యాపకుడు డాక్టర్ ఏటీబీటీ ప్రసాద్ విద్యార్థులను అభినందించారు. కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.






## బిజెపి తలుచుకుంటే టిఆర్ఎస్ నాయకులు రోడ్లు ఎక్కలేరు

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



బిజెపి నాయకులకు, కార్యకర్తలకు ఒక పిలుపిస్తే టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు రోడ్లు ఎక్కలేరని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ హెచ్చరించారు. నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ఇంటిపై తెరాస గూండాల దాడిని ఖండిస్తూ దానికి నిరసనగా శుక్రవారం బిజెపి హన్మకొండ చౌరస్తాలో బిజెపి శ్రేణులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్పొరేటర్లు రావుల కోమల కిషన్, దేశిని సందానందంగౌడ్, ఆర్‌పి.జయంత్‌లాల్, పాశికంటి రాజేంద్రప్రసాద్, ముత్యాల శ్రీనివాస్, బైరి శ్రావణ్, తోపుచెర్ల అర్చన మధుసూధన్‌రావు, కేతిరెడ్డి విజయలక్ష్మి, తీగల భరత్‌గౌడ్, నాంపెల్లి శ్రీనివాస్, పుల్యాల రవీందర్‌రెడ్డి, జన్ను మధు, పుప్పాల రజినీకాంత్, గంట దేవేందర్‌రెడ్డి, కందగట్ల సత్యనారాయణ, మాలోతు నానునాయక్, ఆకాష్ సింఘ్, చల్ల జైపాల్‌రెడ్డి, అనురాధ, కళ్యాణ్, కృష్ణమచారి, రావుల సుదర్శన్, కురిమిండ్ల నది, గందేసిరి శ్రీకాంత్, వరంగంటి రగు, కడవేరు, శ్రీనివాస్, హరిబాబు, శ్రీరాంరెడ్డి, నిఖిల్‌చొప్రా, హరీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తొలిమెట్టును విజయవంతం చేయాలి

*శాయంపేట, నవంబరు18 ప్రభాతవార్త :*



మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని మండల నోడల్ ఆఫీసర్ సూచించారు. మండలంలోని పెద్దకొడెపాక ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఆయన తొలిమెట్టు అమలు తీరుపై హెచ్ఎంలతో సమీక్షించారు. పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఉపాధ్యాయులు పెంచాలన్నారు. అందరి భాగస్వామ్యంతోనే తొలిమెట్టు కార్యక్రమం విజయవంతం అవుతుందని టీచర్లకు సూచించారు. లెస్సన్‌ప్లాన్ ప్రకారం బోధించాలని, పాఠ్యపుస్తకం చివరన ఉన్న కృత్యాలను విద్యార్థులతో చేయించాలన్నారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. హెచ్‌ఎంలతో సమీక్షించారు. ప్రతీ పాఠ్యాంశంలో పిల్లలు అభ్యసన సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని సూచించరాఉ. హెచ్‌ఎంలు ప్రతీ ఐదురోజుల తరువాత మూల్యాంకనం చేయాలన్నారు. సమీక్ష సమావేశంలో పత్తిపాక పెద్దకొడెపాక ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం అనురాధ, పూల్‌సింగ్, రఘు, రజిత, చంద్రకళ, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూ రిజిస్ట్రార్ ఆచార్య శ్రీనివాస్‌రావుకు ఉద్యోగసంఘాల అభినందనలు

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు18 ప్రభాతవార్త :*
వివిధ ఉద్యోగ, విద్యార్థి సంఘాల నాయకులు, బోధనా బోధనేతర సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు శుక్రవారం నూతనంగా రిజిస్ట్రార్ పదవి బాధ్యతలు స్వీకరించిన ఆచార్య టి.శ్రీనివాసరావును ఆయన చాంబర్‌లో కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గెజిటెడ్ ఉద్యోగ సంఘం ప్రతినిధులు డాక్టర్ ఎస్.సుజాత, మహ్మద్ హబీబుద్దీన్, లింగంపల్లి రాము, కె.శ్రీలత, ఐజాక్, ప్రభాకర్ ఉన్నారు.




## వాయిల్‌తండాలో కొనసాగుతున్న కరెంట్ కష్టాలు

### మంటలు అంటుకొని పత్తి దగ్ధం
### రూపాయలు 50వేల ఆస్థి నష్టం

<u>*చెన్నారావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త*</u>

గిరిజన తండాల్లో కరెంటు కష్టాలు కొనసాగుతున్నాయి. మీటర్లు పెట్టుకోవాలని అధికారులు చెప్పడంతో ఇందుకు గిరిజనులు సహకరించక ఇబ్బందులకు గురి చేయగ మండలంలోని శంకరంతండా, వాయిల్‌తండాల్లో



గత ఐదు రోజుల నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయిన విషయం తెలిసిందే. పొద్దంతా వ్యవసాయ పనులకు వెళ్లి ఇంటికి వచ్చిన వారంతా విద్యుత్ సరఫరా లేక అందకారంలో మగ్గుతున్నారు. పిల్లాపాపలతో సహా ప్రతి ఒక్కరు పడరాని కష్టాలు పడుతున్నారు. ఇందులో భాగంగానే గురువారం రాత్రి ఇంట్లోనే ప్రమాధవశాత్తు మంటలు అంటుకొని బాదావత్ రమేష్‌కు చెందిన పత్తి దగ్ధమైందన్నారు. అమ్మేందుకు ఇంట్లో భద్రపరిచిన పత్తి కాలిపోవడంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలిపించారు. దీని విలువ సుమారు 40వేలు ఉంటుందన్నారు. కాగా విద్యుత్ సరపరా కొనసాగించాలని అధికారులను వేడుకుంటున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదని తండావాసులు పేర్కొన్నారు. మీటర్లు తీసుకునేందుకు కొంత సమయం కావాలని చెప్పినప్పటికి స్పందించడం లేదంటున్నారు. విద్యుత్ సరఫరా ఇలానే నిలిచిపోతే రానున్న రోజుల్లో మరిన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుందంటున్నారు.

## గోపా కార్తీక వనభోజనాల కరపత్రం ఆవిష్కరణ

<u>*నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త*</u>

ఈ నెల 20న హంటర్‌రోడ్డులోని వన విజ్ఞాన కేంద్రం జూపార్క్‌లో కార్తీక వన భోజనాలు నిర్వహించుచున్నట్లు గోపా వరంగల్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్‌గౌడ్ అన్నారు. జిల్లాలోని గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ గీత కార్మికుల కుటుంబ బాంధవులు అందరు వనభోజన సంబరాల్లో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాత్యులు శ్రీనివాస్‌గౌడ్, గోపా రాష్ట్ర అద్యక్షులు మద్దెల రమేష్‌గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి సాయన్నగౌడ్, రాష్ట్ర గౌడ్ సంఘం సీనియర్ నాయకులు పెద్ది వెంకటనారాయణగౌడ్ పాల్గొననున్నాట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గండి లింగయ్యగౌడ్, గొడిశాల సదానందంగౌడ్, కక్కెర్ల అశోక్‌గౌడ్, గొడిశాల భాస్కర్‌గౌడ్; దూపటి మనోహర్‌గౌడ్, కక్కెర్ల రంజిత్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కడు పేదరికం... ఆపై అనారోగ్య సమస్యలు

### వైద్యం కోసం దాతలు సహకరించాలని వేడుకలు

<u>*చెన్నారావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త*</u>

అప్పటికే కడు పేదరికం.. ఆపై బాల్యంలోనే తండ్రిని కోల్పోయిన బాలికలకు అనారోగ్య సమస్యలు తోడవ్వడంతో కనీసం వైద్య ఖర్చుల కోసం డబ్బులు లేక దాతల కోసం ఆ కుటుంబం వేడుకంటున్న సంఘటన మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో నెలకొంది. బాదితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నర్సింగోజు నరేష్, భవాణి దంపతులుకు మౌనిక అనే కూతురు ఉందన్నారు. తండ్రి నరేష్ ఇప్పటికే అనారోగ్యంతో మృతిచెందారు. కాగా చిన్నారి మౌనిక పుట్టుకతోనే అంగవైకల్యం, పలు అనారోగ్య సమస్యలు ఎదురయ్యాయి. ఒక చెవికి రంధ్రం లేక, గొంతులో రంధ్రం వచ్చి, దంతాలు పెద్దవిగా వచ్చాయన్నారు. బాల్యం నుండే ఈ సమస్యలు ఏర్పడటంతో మెరుగైన వైద్యం చేయించలేక పేదరిక సమస్యలతో సతమతమవుతుంది. సరిగ్గా మాటలు రాక తీవ్ర అనారోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. గతంలో బాలికను హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చూపించారన్నారు.

**దాతల కోసం వేడుకోలు.....**

కాగా బాలికలకు ఆపరేషన్ చేయిస్తే నయం అవుతుంది. వైద్యులు చెప్పారని వారు పేర్కొన్నారు. ఇలా మూడు సార్లు వైద్యం చేయించాల్సి ఉండగా ఒక్కో వైద్య శస్త్ర చికిత్సకు రూపాయలు లక్ష ఖర్చు అవుతుందంటున్నారు. రెక్కాడితే కాని డొక్కాడని ఆ పేద కుటుంబం స్తోమత లేక దాతలను వేడుకుంటుంది. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి బాలికల వైద్యానికి సహకారం అందించేందుకు 9705136419 నెంబర్‌ను సంప్రదించాలని వేడుకున్నారు.





## పోడు భూముల సర్వే త్వరలో పూర్తి

### -అర్హులందరికి అవకాశం
### - ఎమ్మెల్యే పెద్ది

<u>*నల్లబెల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త*</u>

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోడు భూముల సర్వే కార్యక్రమం ఇప్పటి వరకు 92 శాతం పూర్తియిందని మిగతా 8 శాతం త్వరలో పూర్తి అవుతుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఈర్యతండా గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు సర్వే పూర్తి కాబోతుందని మండలానికి ఒక జిల్లా అధికారిని నియమించి ఫారెస్ట్, రెవిన్యూ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రత్యేక కమిటీగా ఉండి ప్రత్యక్షంగా అటవీశాఖ చట్టం కమిటీని ప్రతి గ్రామంలో నియమించి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ డీటీడీవోలను ప్రత్యేక అధికారులుగా నియమించిందన్నారు. రైతులకు ముందస్తు నోటు సర్వే చేసి తేదిని ఖరారు చేసి ఫీల్డ్ పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు రైతులు అధికారులకు సహకరించడం ద్వారా సర్వే అద్భుతంగా జరిగిందని దాదాపు 22వేల పైచిలుకు ఎకరాల దరఖాస్తులు పరిశీలించడం జరిగిందన్నారు. దీని కోసం 7450 మంది రైతులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. దరఖాస్తు పరిశీలన పూర్తయిన అనంతరం ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుందని దీనికి ముందు తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రత్యేకంగా ట్రైబల్ డిపార్ట్‌మెంట్ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులు పోడు సర్వే కోసం అవకాశం గిరిజనులతో పాటు గిరిజనేతరులకు అవకాశం కలి ్పంచారన్నారు. కొంత మందికి సమాజార లోపంతో దరఖాస్తు చేసుకోలేదని ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి దరఖాస్తు చేసుకోని వారికి సైతం అవకాశం కల్పిస్తామని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి డీటీడబ్ల్యూవో జహిరోద్దిన్, ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, ఎంపిడివో విజయ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, ఫారెస్ట్ అధికారులు, సర్పంచ్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రెండవ ఏఎన్‌ఎంల మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

<u>*నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త*</u>

రెండవ ఏఎన్‌ఎంల రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వైద్య రంగానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఇందులో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న రెండవ ఏఎన్‌ఎంలు పాత్ర కీలకమైనదని ప్రభుత్వ ఆసుపత్రులలో కేసిఆర్ కిట్టుతో డెలివరిల సంఖ్య పెరిగిందని పేదలందరికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లాకు వైద్య కళాశాల మంజూరు చేసి ఇటీవల కాలంలో తరగతులు ప్రారంభం చేసుకున్నామని, నర్సంపేట నియోజకవర్గంలో 52 సబ్ సెంటర్లకు సొంత భవనాలు నిర్మాణం చేసుకుంటున్నామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. రెండవ ఏఎన్‌ఎంల రాష్ట్ర మహాసభలు ఈ నెల 20న హైదరాబాద్‌లోని ఆర్టీసి కళ్యాణ మండలపంలో జరుగుతుందని ఈ మహాసభను జయప్రదం చేయాలని టిఆర్ఎస్‌కేవి రాష్ట్ర నాయకురాలు నల్ల భారతి, జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరు లక్ష్మీనారాయణ, జిల్లా నాయకుడు పాలడుగుల రమేష్, అల్లావుద్దిన్, రెండవ ఏఎన్‌ఎంల నాయకులు చంద్రకళ, రజిత, రాజకుమారి, కవిత, శైలజ, సుమలత, కోమల తదితరులు పాల్గొన్నారు.



## 55వ గ్రంథాలయ వారోత్సవాలు

<u>*నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త*</u>

55వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలనుశుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట శాఖ గ్రంథాలయంలో వారోత్స వాలను ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో అనేక మంది పుస్తకాలు చదివే ఉన్నత స్థాయికి ఎదిగారని అన్నారు. జ్ఞానాన్ని పంచి భాండాగారాలుగా గ్రంథాలయాలు ఉన్నాయి. సాంకేతికపంత పెరిగిన ఎన్ని కంప్యూటర్లు వచ్చిన గ్రంథాలయాలకు ప్రత్యేకత ఉంటున్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్లు పుట్టపాక కుమారస్వామి, గంప రాజేశ్వర్‌గౌడ్, కౌన్సిలర్లు ఎండి. మహబూబ్‌పాషా, నాగిశెట్టి పద్మప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.



## గొత్తికోయగూడెంలో పోలీసుబాస్‌లు ....!!

**-ఏదైనా సమస్య వస్తే అడవితల్లే శరణ్యం**

**-గొత్తికోయ గిరిజన పిల్లలను చూస్తే ముచ్చటేస్తుంది**

**-వాగుల నీళ్ళు దాహం తీర్చుకోవడమే**

**-విజ్ఞానం లేని వాళ్లకు ఎన్నో ఇబ్బందులు**

**-కష్టాలు తప్ప సుఖ జీవనం తెల్వదు**

**-ములుగు ఓఎస్డీ గౌస్‌ఆలం, ఏఎస్పీ కేకన్**

*తాడ్వాయి, ప్రభాతవార్త ::*

ఏజెన్సీ ప్రాంతమైన మలుగు జిల్లాలోని తాడ్వాయి మండల సమీప అడవులను పోలీసు బాసులు సందర్శించడం సంచలనమైంది. దట్టమైన అడవుల్లో జీవిస్తున్న గొత్తికోయగూడెంను జిల్లా పోలీసు బాస్‌లు ఓఎస్‌డీ గౌస్‌ఆలం, ఏఎస్పీ సుధీర్‌కేకన్ సందర్శించారు. పలు సమస్యలను గొత్తికోయలు పోలీసు బాసుల ఎదుట ఏగరుపెట్టారు. దట్టమైన అడవుల్లో నివసిస్తున్న గొత్తికోయగిరిజనులు ఎన్నో ఇబ్బందులను పడుతున్నారని తెలిపారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం, దట్టమైన అడవులు గత మొండ్వాల తోగును సందర్శించడం ఇదే మొదటిసారిగా ఉంది. వాళ్ళజీవన విధానాలు అన్ని అడిగి తెలుసుకున్నారు. తప్పకుండా మీ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. జిల్లా ఎస్పీ సంగ్రామ్‌సింగ్‌పాటిల్ ఆదేశాల మేరకు గొత్తికోయగూడెంను సందర్శించామని తెలిపారు.

**-సంఘవిద్రోహులకు సహకరించవద్దు**

సంఘవిద్రోహ శక్తులకు సహకరించవద్దని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టిందని అన్నారు. ఇలాంటప్పుడు ఇంకా సమస్యలు ఎక్కడ ఉన్నాయని అన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే అధికారులు మీ గూడెం సందర్శిస్తారని తెలిపారు. ఏమైనా ఉంటే చెప్పాలని సూచించారు. అంతేకాని మావోయిస్టులకు సహకరించవద్దని అన్నారు. వివిధ సమాజంలో ప్రజలతో కలిసి జీవించినట్లు అయితే అన్ని సమస్యలు తెలుస్తాయని అన్నారు. త్రాగునీరు సౌకర్యం ఉంది. మీ పిల్లలకు విద్యాభోధన, మెరుగైన వైద్యం అందుబాటులో ఉందని అన్నారు. కూలీ పనులు కూడా లభిస్తున్నాయని మావోయిస్టులకు మీ గూడెంలకు రానివ్వద్దని అన్నారు. వారు అబివృద్ధి నిరోధకులు అని, అభివృద్ధికి అడ్డుపడుతున్నారని తెలిపారు. అడవుల్లో ఉండి వారు సాధించేది ఏమీ లేదని అన్నారు.

**-సమాజంలో కలిసి బతకండి**

గొత్తికోయగిరిజనులు తోడివారితో సమాజంలో కలిసి బ్రతకాలని ములుగు ఏఎస్పీ కేకన్ అన్నారు. మీకు ఏ సమస్య లేకుండా అధికారులు పరిష్కరిస్తారని అన్నారు. ఛత్తీస్‌ఘడ్ నుండి వచ్చినప్పుడు మీరు ఎలా ఉండెనో .. ఇప్పుడు మీ పిల్లలు ఏ విధంగా ఉన్నారో తెలుస్తుందని కదా అని అన్నారు. మీలో మార్పు వస్తే బాగుంటుందని అన్నారు. అనంతరం గొత్తికోయలకు వివిధ రకాల వస్తువులను సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పసరా సీ.ఐ శంకర్, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు, ఏఎస్సై, హెడ్‌కానిస్టేబుల్స్, సిఆర్‌పీఎఫ్ ఎస్సై కానిస్టేబుల్‌లు, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ దృష్టికి కామారం పోడు సమస్య

**-గిరిజనులు నష్టపోతుండే ..**

**-సాగుచేస్తున్నప్పటికి ఫలితం లేకుండా పోయింది**

**-దీర్ఘకాలంగా పోడుభూములకు పట్టాలు రాలేదు**

**-కామారం సర్పంచ్ రేగా కళ్యాణి వినతి**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

తాడ్వాయి మండలంలోని కామారం గ్రామంలో నెలకొన్న పోడు భూముల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. సర్పంచ్ రేగా కళ్యాణి మాట్లాతూ .. కామారం గిరిజనులు చాలా కాలంగా పోడు భూములను సాగు చేస్తున్నప్పటికి కష్టమే తప్ప ఫలితం మొదడం లేదని అన్నారు. గిరిజనులకు పోడు భూమి హక్కుపత్రాల కోసం అధికారులతో సర్వే చేస్తున్నారని అదేవిధంగా కామారం గిరిజనులు కూడా లెక్కలోకి తీసుకుని 15 సంవత్సరాలుగా వారు సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు ఇచ్చేందుకు ఫారెస్టు అధికారులు, రెవెన్యూ అధికారులు భూములను కొలతలు కొలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తాడ్వాయి తహసిల్దార్ ములకనూరు శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. దీర్ఘకాలంగా ఉన్న పోడుభూములకు పట్టాలు వచ్చే విధంగా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కరించాలని కోరారు. లేకపోతే కామారం గిరిజనులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని అన్నారు.



## ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ దాడిని ఖండించి బిజెపి క్రిష్ణవేణి

*ములుగు, నవంబర్ 18, ప్రభాతవార్త :*

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై తెరాస గుండాల దాడిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర క్రిష్ణవేణి నాయక్ తీవ్రంగా ఖండించారు. ములుగు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎంపీ అరవింద్ ఇంట్లో లేని సమయంలో ఎమ్మెల్సీ కవిత గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అని ఆమె అన్నారు. రాజకీయ నిరుద్యోగి అయిన కల్వకుంట్ల కవిత ఎంఎల్‌సిగా ఎన్నికయి ఇప్పుడు లిక్కర్ స్కాంలో తనని ఎక్కడ అరెస్టు చేస్తారోనని చిల్లర రాజకీయాలు చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి చల్లూరి మహేందర్, జిల్లా యువమోర్చ అధ్యక్షులు కొత్త సురేందర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాయికంటి పరమేశ్వర్, బిజెపి నాయకులు బాణాల రాజ్ కుమార్, ప్రవీణ్, నాగ సాయి, కట్ట సాయి తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయ పునరుద్ధరణ అభినందనీయం

**బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్**

*వెంకటాపూర్, నవంబర్ 18, ప్రభాతవార్త :*

మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన యువకులంతా కలిసి గ్రామీణ గ్రంథాలయాన్ని పునరుద్ధరించడం అభినందనీయమని బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ అన్నారు. గ్రంథాలయాన్ని స్థానిక సర్పంచ్ గట్టు కుమారస్వామితో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూతపడిన గ్రంథాలయానికి పూర్వవైభవం తీసుకువచ్చేలా యువకులంతా కలిసి పనిచేయడం గొప్ప విషయమన్నారు. గ్రంథాలయం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట గ్రామీణ గ్రంథాలయం అధ్యక్షులు బీరెల్లి మనోజ్, బిజెపి నాయకులు గంగుల రాజ్ కుమార్, సాంబయ్య, తక్కల్లపల్లి సుమన్ రావు, తంగళ్లపల్లి శ్రీధర్, కిరణ్, కర్ణాకర్, వీరెందర్, మహేష్, గ్రంథాలయ కమిటీ సభ్యులు ఉన్నారు.






## బాలల హక్కులు కాపాడటం మన బాధ్యత

**ప్రధానోపాధ్యాయులు ఎస్. వీరెందర్**

*ములుగు, నవంబర్ 18, ప్రభాతవార్త :*

బాలల హక్కులు కాపాడే బాధ్యత మనందరి బాధ్యతని ప్రధానోపాధ్యాయులు ఎస్. వీరెందర్ అన్నారు. ములుగు



మండలంలోని జంగాలపల్లి హైస్కూల్‌లో బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు గ్రామంలోని ప్రధానవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ప్రధానకూడలి వద్ద విద్యార్థులు వర్తులాకారంగా నిలబడి బాలల హక్కులు, బాలకార్మిక వ్యవస్థ నిరూ ్మలన, బాల్యవివాహాల నిర్మూలన, బాలలపై లైంగిక వేదింపుల నివారణకు ఫోక్సో చట్టం మొదలైన అంశాల గురించి ప్రధానోపాధ్యాయులు వివరించారు. నేటి బాలలే రేపటి పౌరులని, బేటి బచావో బేటి పడావో అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్ ఆవుట్‌రిచ్ వర్కర్ స్వర్ణలత, రాంబాబు, సర్పంచ్ మసరగాని అనితరాణి, మాజీ ఎంపీపీ వినయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి గ్రామస్తులు పాల్గొన్నారు.

## షర్మిల పాదయాత్రను విజయవంతం చేయాలి

**వైఎస్‌ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి**

*ములుగు, నవంబర్ 18, ప్రభాతవార్త :*

ఈ నెల 25 నుండి ములుగు జిల్లా లో వైఎస్‌ఆర్‌టిపి అధినేత షర్మిలమ్మ చేపట్టనున్న ప్రజా ప్రస్థాన యాత్రను విజయవంతం చేయాలని



వైఎస్‌ఆర్‌టిపి ములుగు జిల్లా అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదివాసులు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలు, రైతులు, విద్యార్థులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు అన్న తిరుపతి, ఒద్దుల లక్ష్మీ, దుగ్యాల ప్రవీణ్, ఎండీ. ఖాదర్, మెట్టు సురేష్, బల్ల ప్రతాప్, బాడిశ సువాస్, బాగే నరసింహులు, నాగేశ్వర్ రావు, చేను నరేష్, బాలకృష్ణ, పూనం సాయి తేజ, ఆకాశ్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న తస్లీమా

**ములుగు, నవంబర్ 18, ప్రభాతవార్త :** ములుగు మండల కేంద్రానికి చెందిన నాయకపోడు కాలనీ నిరుపేద కుటుంబానికి చెందిన చిర్ర ఎల్లక్క అనారోగ్యంతో కొద్ది రోజుల క్రితం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ మృతురాలి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మృతురాలి కుటంబానికి సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందించి తన ఔదార్యం చాటుకున్నారు.

# సమస్యలపై గలమెత్తిన కాంగ్రెస్ నాయకులు



**అస్తవ్యస్తంగా మారిన అంతర్గత రోడ్లు**
**పట్టించుకోని ఎమ్మెల్యే**
**పిసిసి సభ్యులు పెండెం రామానంద్**

**నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలో అంతర్గత రోడ్లన్ని అస్తవ్యస్తంగా మారాయని దీంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నప్పటికి స్థానిక ఎమ్మెల్యే ఏమాత్రం పట్టించుకోవడం లేదని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపాలిటి కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానంద్ మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని అన్ని వార్డులలో మిషన్ భగీరథ పైప్‌లైన్లు వేసి వాటిని చదును చేయకుండా ఎక్కడికక్కడే వదిలివేయకపోవడంతో గుంతల మయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నీటి సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నప్పటికి మున్సిపల్ అధికారుల దృష్టికి ఎన్నిక సార్లు తీసుకుపోయిన ఉపయోగం లేకపోయిందన్నారు. అదేవిధంగా పట్టణంలో డ్రైనేజి అస్తవ్యస్తంగా ఉందని ఏ వార్డు చూసినా సమస్యలు రాజ్యమేలుతున్నాయని విమర్శించారు. నర్సంపేట పట్టణాన్ని స్మార్ట్ సిటీగా చేస్తానని గొప్పలు చెప్పుకున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఒకసారి వాడవాడన తిరిగి చూస్తే అందమైన సిటి ఎక్కడ కానవస్తుందో తెలుస్తుందన్నారు. ఇప్పటికైనా పట్టణంలో అంతర్గత రోడ్లన్నింటిని మరమ్మత్తులు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ ప్రజల పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి చింతల సాంబరెడ్డి, కాట ప్రభాకర్, కౌన్సిలర్లు ములుకల వినోద సాంబయ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అడెపు రమ, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచర్ల వెంకన్న, పట్టణ ఉపాధ్యక్షులు ఒర్సు సాంబయ్య, కార్యదర్శి ఒర్సు శ్రీను, పట్టణ యూత్ అధ్యక్షుడు ములుకల మనీష్, మండల యూత్ జనరల్ సెక్రటరి బొంత రంజిత్, నాయకులు ఎల్ల ప్రతాప్‌రెడ్డి, రఘు, వేముల సారంగం, గొర్రె నవీన్, పంబి వంశీ, చిప్ప నాగ, కార్తిక్‌రెడ్డి, రవిచారి, రాజేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుంది

**జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బజ్జూరి ఉమా పిచ్చిరెడ్డి**



**కురవి, నవంబర్ 18, ప్రభాతవార్త:**

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి బజ్జూరి ఉమా పిచ్చిరెడ్డి, ఎంపీపీ గుగులోతు పద్మావతి రవినాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని అయ్యగారిపల్లి, తాళ్లసంకీస, సీరోలు, పెద్ద తండ, కురవి, నేరడ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి పంటకు ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించిందని, రైతులు పండించిన ధాన్యాన్ని దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని 48 గంటలలోపు రైతు ఖాతాల్లోకి జమ చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ లాలయ్య, నాయకులు దొడ్డ గోవర్ధన్ రెడ్డి, కురవి ఆలయ చైర్మన్ రాము నాయక్, గుగులోత్ రవినాయక్, తహశీల్దార్ ఇమ్మాన్యుయల్, ఎంపీడీవో సరస్వతి, సిసిలు సులోచన, రామారావు, వసుమతి, మంజుల, పలువురు మహిళా సంఘం సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ క్రీడాప్రాంగణాలు వెంటనే పూర్తిచేయాలి

**జిల్లాలో వందశాతం పన్నుల లక్ష్యం పూర్తిచేయాలి**
**జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

తెలంగాణ క్రీడాప్రాంగణాలు వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. శుక్రవారం జనగామ కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లాలోని మండలపరిషత్ అభివృద్ధి అధికారులు, తహసీల్దార్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మిగిలిన క్రీడాప్రాంగణాలు వారం రోజుల్లో పూర్తి చేయాలని అందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించి క్రీడాప్రాంగణాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మినీ బృహత్ పల్లెప్రకృతి వనాల కోసం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వందశాతం పన్నుల లక్ష్యం పూర్తి చేయాలని గ్రామాల్లో వైకుంఠ ధామాలు, పల్లెప్రకృతి వనాలు, నర్సరీలు, సెగ్రిగేషన్ షెడ్స్, తడి పొడి చెత్త, మల్టీలేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్, దాతల సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. వచ్చే హరితహారంకు పూలు, పండ్లమొక్కలు, ఇతర మొక్కలు సిద్ధంగా ఉండేందుకే చర్యలు తీసుకోవాలన్నారు. ఈజీఎస్ పనుల్లో అన్ని ప్యారమీటర్లలో జిల్లాను ముందుంచాలని గ్రామాల్లో జనన మరణాలు నమోదుచేసి గ్రామాల్లో అన్ని రిజిస్టర్లు సవ్యంగా నిర్వహించాలని అందుకు పంచాయతీ కార్యదర్శులు నిబద్ధతతో పనిచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ జి.రాంరెడ్డి, జడ్పీ సీఈవో వసంత, జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి ఆలయ నిర్మాణంపై చీఫ్‌విప్ ప్రత్యేక సమావేశం



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

చారిత్రాత్మక భద్రకాళి అమ్మవారి దేవాలయ మడ వీధుల నిర్మాణాలు ఆగమన శాస్త్రం ప్రకారమే ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో భద్రకాళి మాడ వీధుల నిర్మాణంపై చీఫ్ విప్ వినయభాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానకు అధ్యక్షత వహించిన చీఫ్‌విప్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి భద్రకాళి దేవాలయం చుట్టు మాడ వీధులు నిర్మాణం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. భద్రకాళి ఆలయం చుట్టూ మాడ వీధులు నిర్మాణం చేయడంతో ఆలయ రూపురేఖలు మారిపోనున్నాయని అన్నారు. అమ్మవారి మడ వీధుల నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌డీఎఫ్(స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్) క్రింద రూ. 20 కోట్లు, కూడా కింద 10 కోట్ల నిధులు ఖర్చు చేస్తుందన్నారు. మాడ వీధుల నిర్మాణానికి అవసరమైన సాంకేతిక సహకారం నిట్ ప్రొఫెసర్లు అందిస్తారని అన్నారు. రాజగోపురం, మాడ విధుల నిర్మాణంనకు సంబంధించిన భూసార పరీక్షలు నిర్వహించాలని అన్నారు. మాడ వీధులు నిర్మాణం అమ్మవారి పాదాల కింద ఉండే విధంగా నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. నిర్మాణాలు అన్ని సాంకేతిక నైపుణ్యాలతో పాటు శాస్త్ర ప్రకారమే ఉండాలి అన్నారు.

# కుక్కల స్వైర విహారం

**పిల్లల్లో భయాందోళన**
**ప్రభుత్వ ఆస్పత్రిలో వ్యాక్సిన్ కొరత**
**కుక్క కాటు గురైన వ్యక్తి ప్రైవేట్ ఆస్పత్రులే దిక్కు**
**ప్రధాన రహదారుల వాహనదారులపై కుక్కల దాడులు**



**భీమదేవరపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త**

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వివిధ గ్రామాల్లో వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు కూలీలు మహిళలు దాడుల వెంబడి నడుచుకుంటూ వెళ్తుంటే కుక్కలు దాడి చేయడం వల్ల పలువురు గాయాల పాలవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేయడం వల్ల పలువురు గాయాల పాలవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .మండల పరిధిలో వంగరలో ప్రభుత్వ ఉన్నతాస్పత్రి ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయితీలో ప్రభుత్వ ప్రాథమిక ఆస్పత్రి నిరంతర వైద్య సేవలు అందించిన పలు గ్రామాల నుంచి కుక్కలు దాడి చేసిన కుక్క కాటు గురైన వ్యక్తులు గాయాలపాలై ఆస్పత్రిలో ప్రభుత్వం నుంచి సరఫరా అయిన వ్యాక్సిన్ సరిపోక కొరత ఏర్పడడంతో ప్రైవేట్ ఆస్పత్రిని ఆశ్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ ఆస్పత్రిలో వ్యాక్సిన్స్ కొరతలేకుండా చూడాలని స్థానికులు, మండల ప్రజలు కోరుకుంటున్నారు. మండల పరిధిలోని గ్రామ పంచాయితీ అధికారులు కుక్కల సంఖ్య తగ్గించే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు. గ్రామాల్లో కుక్కలు వల్ల పిల్లలు భయాందోళనకు గురికావడం గమనార్హం. ప్రధాన రహదారులు రోడ్డుపై పడి తీవ్ర గాయాల పాలవుతున్నారు. ఉన్నతాధికారులు కుక్కల దాడుల నుంచి ప్రజలను కాపాడుకునే చర్యలు తీసుకోవాలని స్థానికులు వాపోతున్నారు.

# పాలకులు మరిచారు

# రోడ్డుపై గుంతలు పూడ్చిన పోలీసులు



**దంతాలపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త:**

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పాటు వివిధ సంఘటన కారణంగా ఖమ్మం, వరంగల్, సూర్యాపేట వెళ్లె ప్రధాన రహదారిపై పడిన గుంతలను ఎస్సై జగదీష్ చొరవ చూపి పోలీసుల అధికారులతో కలిసి శుక్రవారం పూడ్చారు. అనంతరం స్థానికులు మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకులు రోడ్ల నిర్మాణం చేయకుండా మరచి పోవడంతో పోలీసు అధికారులు మాత్రం చొరవ తీసుకొని రోడ్డుపై పడిన గుంతలను పూడ్చటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రోడ్డు, భవన శాఖాధికారులు స్పందించి వివిధ ప్రాంతాలలో ఏర్పడిన రోడ్లపై గుంతలను చదును చేసి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.

## ఇరవై లక్షలతో కమ్యూనిటి హాల్ నిర్మానానికి శంకుస్థాపన

**వేలేర్ నవంబర్18 ప్రభాతవార్త:**

మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో నూతనంగా కమ్యూనిటి హాల్ నిర్మించడానికి శుక్రవారం సర్పంచ్ గోదల రాజిరెడ్డి, జెడ్‌పిటిసి చాడ సరిత రెడ్డి భూమిపూజ చేశారు. గ్రామంలోని రామాలయం ఆవరణలో కమ్యూనిటి హాల్ నిర్మించడానికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తన నిధులు నుండి మంజూరు చేసిన ఇరవై లక్షల రూపాయలతో నిర్మాణం పనులు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కమ్యూనిటి హాలు నిర్మానానికి సహకరించి నిదులు మంజూరు చేసిన కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బాలే వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ గోవింద సురేష్, మాజీ ఎంపిటిసి బొజ్జ రవిందర్ యాదవ్ స్థానిక నాయకులు విజేందర్ రెడ్డి, బట్టు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో శరవేగంగా అభివృద్ధి పనులు



**పోచమ్మమైదాన్, నవంబర్ 18, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్‌లోని పోచమ్మమైదానం ఎస్సీ కాలనీ, భారతీ డిగ్రీ కాలేజ్ లైన్ హనుమాన్ టెంపుల్ లేన్‌లో గత కొంతకాలంగా రోడ్ల సమస్యలతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా 22వ డివిజన్‌కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి చొరవతో ఎట్టకేలకు డివిజన్‌లో నూతన సీసీ రోడ్ల పనులను ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా కార్పోరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపం లేకుండా పటిష్టమైన రోడ్లను నిర్మించాలని కాంట్రాక్టర్‌కుసూచించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పోరేటర్ బస్వరాజు కుమార్, కృషికి స్థానిక ప్రజలు, డివిజన్ ముఖ్యనాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# గుడిసెలో నే ఉండాలి లేదా జైల్లోనే ఉండాలి

## నిరుపేదలం న్యాయ పరంగానే గుడిసెలు వేసుకుంటున్నాం

## సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



**ఎల్కతుర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త**

మండల సూరారం గ్రామంలో 566 సర్వే నెంబర్లు గల 51ఎకరం 4 గుంటల భూమిలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కోసం నిరుపేద ప్రజలు ఎర్రజెండాలు పాతి పోరాటానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తుండగా రెవెన్యూ, అధికారులు పంచాయితీ రాజ్ సెక్రటరీ, పోలీసువారు వచ్చి పార్టీ నాయకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ నిరుపేదలైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇండ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం నిర్వహిస్తామన్నారు. ఈ పోరాటానికి ప్రజలు, ప్రజా సంఘ నాయకులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు అందరూ నైతిక మద్దతు తెలియజేయాలని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇల్లు నిర్మిస్తామని ఇప్పటివరకు నిర్మించి ఇవ్వకపోవడం హేయమైనా చర్యఅని ఈరోజు పట్టణ ప్రాంతంలో గానీ గ్రామీణ ప్రాంతాల్లో గానీ 60% ప్రజలకు కనీస ఇండ్ల నిర్మాణానికి జాగలేక ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డబుల్ బెడ్ రూం ఇల్లు నిర్మించి ఇవ్వాలని, అర్హులైన నిరుపేద ప్రజలకు భూమి ఇవ్వాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఎర్రజెండాలు పాతి ప్రభుత్వ భూమిని తామే పంచుతామని ఈ సందర్భంగా అన్నారు. ఈ పోరాట నిర్వాహణకు అన్ని గ్రామాల నుంచి ఒక నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలు ప్రతి గ్రామం నుంచి ఇద్దరు, ముగ్గురు సభ్యులున్నారని ఈ భూ పోరాటం విజయవంతం అయ్యేవరకు ఈ భూ నిర్వహణ కమిటీ అవిశ్రాంతంగా శ్రమిస్తుందని పార్టీ నాయకత్వం సైతం కేసులైన, జైలైన వెనకాడకుండా పోరాటం నిర్వహిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదరి శ్రీనివాస్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుతోట బిక్షపతి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి ఉట్కూరి రాములు కార్రె లక్ష్మణ్ సంకీర్తన ఓదెలు, జక్కు రాజు గౌడ్ సీపీఐ జిల్లా సమితి సభ్యులు బాషబోయిన సంతోష్, సీపీఐ మండల నాయకులు మర్రి విజయ్ సూర మొగిలి, నిమ్మల మనోర్, శనిగరపు రాజకొమురయ్య, పెండ్యాల అయిలయ్య, ప్రేమలత మంతుర్తి వెంకటయ్య మేకల విజయ సునీత మట్టెల శారద తిరుమల 600మంది నిరుపేదలు వారి స్థలాలను కేటాయించుకోని ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.

# గోపాల్‌పూర్‌లో ఘనంగా సహకార సంఘాల వారోత్సవాలు



**ఎల్కతుర్తి, నవంబర్ 18, ప్రభాతవార**

మండలంలోని గ్రామ రైతు ది గోపాల్‌పూర్‌సేవ పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో సహకార వారోత్సవాలు జరుపుకోవడం జరిగిందని సంఘం అధ్యక్షులు గుజ్జ శ్యాంసుందర్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు సంఘంలో సభ్యులుండాలని రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీలతో, పెస్టిసైడ్ పేస్ట్ సీడ్ విత్తనాలు ప్రభుత్వ ధరలు నిర్ణయించిన ప్రకారమే దొరుకుతాయన్నారు. ఈ వారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సహకార సంఘం అధికారి నాగేశ్వర్ రావు, సంధ్యారాణి అసిస్టెంట్ రిజిస్టర్ నోడల్ ఆఫీసర్ మనోహర్, కేవీ కే జమ్మికుంట సీనియర్ సైంటిస్ట్ ఎన్ వెంకటేశ్వర్ రావు, ఏఈఓ తిరుపతి గ్రామ సర్పంచ్ మాసిపెద్ది భాస్కర్ రావు పాలకవర్గ సభ్యులు సంఘ సభ్యులు, గ్రామస్థులు పాల్గొని సంఘ సభ్యులు అందరూ కలిసి జెండా ఆవిష్కరించి ఘనంగా జెండా ఆవిష్కరించారు. అధికారులు సంఘంలో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు సభ్యులకు అభివృద్ధి ఎలా చేయాలనే విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ నాయకులు పాతిన ఎర్ర జెండాలను తొలగించాలి

## తాశీల్దార్ రవీందర్ రెడ్డి

**ఎల్కతుర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త**

మండలంలోని హైవే రోడ్ సమీపంలో ఉన్న సూరారం గ్రామానికి సంబంధించిన సర్వే నెం. 566 గల భూమిని సామాజిక హితహారంకు కేటాయించడం జరిగిందని అట్టి భూమిని సీపీఐ నాయకులు ఎర్ర జెండాలు పాతినట్లు సమాచారం తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి చూడడం జరిగిందని తక్షణమే విరమించుకోవాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకొనుటకు సిద్ధమని హెచ్చరించినట్లు స్థానిక తహశీల్దార్ గుజ్జల రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా మీడియాకు తెలియజేశారు. అలాగే అట్టి భూమితో పాటు ఇతర ఏ భూమిని సీపీఐ నాయకులు ఏ రాజకీయ పార్టీ



నాయకులుగానీ ఎర్రజెండాలు పాతిన విరమించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు సీపీఐ నాయకులు తెలియజేశారు. సంఘటన స్థలం చేరుకున్న తహశీల్దార్ రవీందర్ రెడ్డి,ఎస్సై, ఎంపీపీ నగేష్ గ్రామ సర్పంచ్‌కుర్ర సాంబమూర్తి గౌడ్, ఎంపీడీఓ సునీత ఎంపీఓ గజ్జల విమల శ్రీధర్ సూరారం పంచాయితీ కార్యదర్శిలున్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల అధ్యక్షులుగా గడ్డం లలిత

**ఎల్కతుర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హన్మకొండ జిల్లా అధ్యక్షులు జరుముల రామ్మూర్తి హాజరై మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా వంట చేస్తున్న కార్మికులు సరైన సమయంలో బిల్లులు జీతాలు రాకపోగా అప్పులు తెచ్చి వంటలు చేస్తున్నారని కోడిగుడ్లు వంట కార్మికులు ఒక గుడ్డుకు రూ. 4 పెట్టి గుడ్లు తెచ్చి పిల్లలకు అందిస్తున్న సమయంలో ప్రభుత్వమే కోడి గుడ్లు సరఫరా చేయాలని కార్మికులకు పని బాధ్యత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులు ఐక్యంగా ఉండి ఉద్యమాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. గౌరవాధ్యక్షులు పబుబ్బ పుష్ప అధ్యక్షురాలుగా గడ్డం లలిత ఉపాధ్యక్షులుగా తోకల రమ ఇట్టవేయిన ఐలమ్మ ప్రధాన కార్యదర్శిగా సాతూరి వసంత సహాయ కార్యదర్శిగా మండల స్వరూప చినుముల జయ కోశాధికారిగా రైతు స్వరూప సభ్యులుగా ఉన్నట్లు వారు తెలిపారు.

# కార్తీక మాస వన భోజనానికి తూర్పు ఎమ్మెల్యేకు ఆహ్వానం

## తూర్పు మున్నూరు కాపు నాయకులు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ జిల్లాలో ఆదివారం దూపకుంట రోడ్‌లోని మై మాస్టర్స్ స్కూల్ ప్రాంత పరిధిలోని మామిడి తోటలో జరిగే మున్నూరు కాపు కారీనతక మాస వనభోజన మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా మున్నూరు కాపు ముద్దుడబిడ్డ వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను ఆహ్వానించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం నాయకులు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ఆరూరి



**హసన్‌పర్తి నవంబర్18 ప్రబాతవార్త:**

హసన్పర్తి మండలం జయగిరి గ్రామానికి చెందిన బొల్లవేణి సుధాకర్ పోలీస్ కానిస్టేబుల్‌గా విదిలు నిర్వహిస్తూ అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు. విషయన తెలుసుఏకున్నవర్దన్న పేట ఎమ్మెల్యే వరంగల్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు ఆరూరి రమేష్ వారి కుటుంబానిన్న పరమార్శించారు. అనంతరం సీతంపేటకు చెందిన ఆడెపు మణెమ్మ ప్రథమ వర్ధంతికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిదులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తకొండ జాతర దుకాణాల వేల వాయిదా

**భీమదేవరపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త**

కొత్తకొండ దేవస్థాన జాతర దుకాణాల టెండర్ వేలం పాటాలు వాయిదా పడినట్లు ఆలయ ఈఓ కిషన్ రావు తెలిపారు. శుక్రవారం జరగాల్సిన వేలంపాటల్లో దేవాయంలకు రంగులు సున్నాలు వేయుట లోయస్ట్ కొటేషన్ టెండర్ రూ. 57,500లకు ధర్మారం గ్రామానికి చెందిన కొత్తపల్లి వంశీ వేలం పాట ద్వారా దక్కించుకోవడం జరిగింది. ఇతర జాతర దుకాణాలైన కొబ్బరికాయలు గుమ్మడికాయలు కోరమీసాలు అమ్ముకొని ఆకు తదితర వేలంపాటదారులు రాకపోవడం చేత ఈ నెల 28కి వాయిదా వేయడం జరిగిందని ఆలయ ఈఓ తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు ధరావత్ సొమ్ము డిడి రూపంలో, క్యాష్ రూపంలో చెల్లించవచ్చని పాటాధారి ఆధార్ కార్డు చెక్కులు వెంట తీసుకొని రావాలని ఈఓ తెలిపారు.




# జనగామ వార్త

## వాసవి మాత నవరాత్రోత్సవాలు ప్రారంభం

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు18 ప్రభాతవార్త :**

ఆర్యవైశ్య కులదేవత వాసవి కన్యకాపరమేశ్వరి పీఠం ప్రతిష్ఠ, నవరాత్రి మహోత్సవాలు స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని శివునిపల్లి గ్రామంలోని జయగార్డెన్‌లో శుక్రవారం నుంచి ప్రారంభమైనట్లు నిర్వాహకులు జిల్లా రాములు, యాద శ్రీనివాస్, గోలి ప్రశాంత్, కూరెల్లి సౌభాగ్యం తెలిపారు. ఈ నవరాత్రి ఉత్సవాలు ఈనెల 18నుంచి 26వరకు కొనసాగుతాయని, ప్రతీరోజు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు వాసవిమాతకు పూజ కార్యక్రమాలు ఉంటాయని అనంతరం అన్నప్రసాద వితరణ ఉంటుందని, సాయంత్రం 6గంటల నుంచి 8గంటల వరకు పూజా కార్యక్రమాలు అనంతరం అల్పాహారం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఉదయం 8గంటలకు డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ నుంచి శివునిపల్లి వరకు వాసవిమాత విగ్రహంతో శోభయాత్ర ఉంటుందన్నారు. కావున ఈ ఉత్సవాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని వాసవిమాత కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.



## శ్రీశ్రీశ్రీ మదనానంద సరస్వతి స్వామివారి 22వ ఆరాధన ఉత్సవం

**బచ్చన్నపేట, నవంబరు18 ప్రభాతవార్త :**

అనేకజీర్ణ దేవాలయాలను ఉద్ధరించి నడయాడిన దైవంగా పేరుగాంచిన శ్రీశ్రీశ్రీ మదనానంద సరస్వతి స్వామివారి 22వ ఆరాధన ఉత్సవం





బచ్చన్నపేట మండలం కొడ్వటూరు సిద్దులగుట్టపైగల సదానంద దత్తాత్రేయ క్షేత్రంలో ఆదివారం నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలియచేశారు. పూర్వ మెదక్ జిల్లాతోపాటు వరంగల్ జిల్లాలోని అనేక ప్రాంతాలలోని అనేక దేవాలయాలలో ధూపదీప నైవేద్యాలు నిర్విఘ్నంగా జరగడానికి కారణభూతులైన స్వామివారి అనుగ్రహంతో దత్తాత్రేయ మందిరం నిర్మింపబడిందని, ప్రతీ సంవత్సరం కార్తీక బహుల ఏకాదశి నాడు స్వామివారి ఆరాధన ఉత్సవం జరుగుతుందని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా స్వామివారి మూలవిరాట్టుకు పూర్ణాభిషేకం, ఆరాధన, అన్నదానాది కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలి

**రఘునాథపల్లి, నవంబరు18 ప్రభాతవార్త :**

మండలంలోని వెల్దిగ్రామానికి చెందిన రాసమల్ల నర్సింగరావు(48) హైదరాబాద్‌లో పెయింటింగ్‌గా రోజువారి కూలీగా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషిస్తుండేవాడని, గత వారం రోజుల నుంచి అనారోగ్యంతో హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతదేహాన్ని తెలంగాణ రాష్ట్ర భవనకార్మికుల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రసమల్ల కొమురయ్యతోపాటు గ్రామ ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. మృతుడికి భార్య, కుమారుడు,కుమార్తె ఉన్నారు. కార్యక్రమంలో నీలం భాస్కర్, సింగపురం రవి, కార్మికులు, మరికొకల రాజు, కొయ్యడ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్ ఇంటిపై దాడికి నిరసనగా తెరాస పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం

**జనగామ టౌన్, నవంబరు18 ప్రభాతవార్త :**

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై టీఆర్ఎస్ గుండాల దాడిని నిరసిస్తూ బీజేపీ జనగామ పట్టణ శాఖ పట్టణ అధ్యక్షుడు వారణాసి పవన్‌శర్మ ఆధ్వర్యంలో టీఆర్ఎస్‌పార్టీ దిష్టిబొమ్మను శుక్రవారం జనగామ చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ టీఆర్ఎస్‌పార్టీ పూర్తి అభద్రతా భావంతో ఉందని, బీజేపీ పార్టీ ఎదుగుదలను ఓర్వలేక అసహనంతో ప్రవర్తిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ కవితను తాను జైలుకు వెళ్లడం ఖాయమని భావించి చిల్లర చేష్టలు చేస్తూ ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టి సానుభూతి పొందాలని చూస్తున్నారన్నారు. ఇలాంటి దాడులకు ప్రతిదాడులు ఉంటాయని, మీ రాజకీయ ప్రయోజనాలకోసం రాష్ట్రంలో అలజడి సృష్టిస్తున్న టీఆర్ఎస్ పార్టీకి త్వరలో ప్రజలు బుద్ధిచెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంటరీ కోకన్వీనర్ కొంతం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, వెంకట్‌రెడినడ, చంద్రయ్య, పిట్టల సత్యం, బీజెవైఎం జిల్లా అధ్యక్షుడు మహిపాల్, సందీప్, హరీష్, బింగిరమేష్, నిమ్మల మధు, పసుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

- **అరవింద్ ఇంటిపై దాడిచేసిన వారిని శిక్షించాలి..:**
- **పాలకుర్తిలో..:**

బీజేపీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై విచక్షణారహితంగా దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ అన్నారు. శునరకవారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా మహేందర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి గుండాయిజాన్ని ప్రోత్సహిస్తున్నారని బీజేపీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మారం రవికుమార్, నిరంజన్‌రెడినడ, సోమేశ్వర్, మామిండ్ల వెంకన్న, హరికృష్ణ, మహేష్, రానా ప్రతాప్ పాల్గొన్నారు.



## రైతులు దళారులను ఆశ్రయించవద్దు

### -ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

**రఘునాథపల్లి, నవంబరు18 ప్రభాతవార్త :**

దేశంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం రైతులు పండించిన వరిధాన్యం కొనడం చేతకాదు కానీ వందలకోట్లతో ఎమ్మెల్యేలను అడ్డదారిలో కొనుగోలు చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండలంలోని శివాజినగర్ గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో 2022-23సంవత్సరానికి గాను వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రాజయ్య ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతును రాజుచేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు. వానకాలంలో రైతులు పండించిన వరిధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడలేని విధంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి అట్టి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులవద్దనుంచి నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే సాధారణ రకం రూ.2040, మద్దతు ధరతో అదేవిధంగా ఏగ్రేడ్ రకం రూ.2060ల మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఎవరూకూడా మధ్య దళారులకు గాని మిల్లర్లకు గాని బ్లాక్ మార్కెట్ ద్వారా అమ్ముకోవడం ద్వారా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని సూచించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు వారాల రమేష్, ఎంపీటీసీ బొల్లంపల్లి సరోజన, సర్పంచ్ శివరాత్రి కొమురయ్య, ముసిపట్ల విజయ్, బిర్రుమధు, మడ్లపల్లి సునిత రాధాకృష్ణ, తిప్పారపు రమ్య బాబురావు, తాటికొండ వెంకటేశ్, జోగు శ్రీకాంత్, కార్యాలయ ఇన్‌చార్జి తాళ్లపల్లి ఎల్లయ్య, హరీష్, సురేష్, రాజు, మేడ స్వామి, గరిగెపర్వతాలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



## దర్దెపల్లిలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**పాలకుర్తి, నవంబరు18 ప్రభాతవార్త :**

మండలంలోని దర్దెపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధిసంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్, ఎంపీటీసీ మంద వీరలక్ష్మీ సోమయ్య, జిల్లాపశు గణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ వీరమనేని రఘుబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రఘుబాబు మాట్లాడుతూ పాడి రైతులకు పశుగ్రాసాల పెంపకం పశువులకు వస్తున్న జబ్బుల గురించి దూడలకు నట్టల నివారణ గురించి కృత్రిమ గర్భధారణ చేపిస్తే మేలు జాతి దూడలు పుట్టుతాయని వివరించారు. పాడిపశువులకు గర్భకోశ వ్యాధులకు ఎదకురాని పశువులకు చూడి పరీక్షలు చేసి 66పశువులకు చికిత్సచేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అలాగే 42దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. శిబిరంలో మండల పశువైద్యాధికారి శశాంక్‌రెడినడ, కరుణాకర్‌రెడినడ, గోపాలమిత్ర సూపర్‌వైజర్ వై.రాజేశ్వరరావు, విజయ డైరీ సూపర్‌వైజర్ జయసింహా రెడ్డి, గోపాలమిత్రులు సిహెచ్.సమ్మయ్య, సమ్మయ్య, బి.మధు, ఎ.వెంకటయ్య, మండల పశుమిత్రలు, పాడిరైతులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం గల్లకురుమల ఆగ్రహానికి గురికాక తప్పదు

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు18 ప్రభాతవార్త :**

స్టేషన్‌ఘన్‌పూర్ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలోని పశువుల ఆస్పత్రి ఆవరణలో రౌండ్ టేబుల్ సమావేశం మండల అధ్యక్షులు మేకల మల్లేశం అధ్యక్షతన శుక్రవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదం రమేష్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో మాంసం ఉత్పత్తిలో చాలా వెనుకబడి పోయామన, మన రాష్ట్రానికి ఇతర రాష్ట్రాల నుంచి అనేకమైన గొర్రెలు, మేకలు దిగుమతి అవుతున్నాయని అక్కడి రాష్ట్రంలోని గొర్రెలకాపరుల ఆర్థికంగా మన డబ్బులతో వారు అభివృద్ధి చెందుతున్నారని గతంలో సీఎం కేసీఆర్‌అన్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ మునుగోడు ఎన్నికల ముందు గొల్లకురుమలకు నగదు బదిలీచేస్తానని వారి బ్యాంక్ అకౌంట్‌లో నగదువేసి డబ్బులు తీసుకోకుండా గొర్రెలకాపరుల బ్యాంక్ ఖాతాలను లాక్‌చేశారని ఆరోపించారు. స్థానిక పశువైద్యశాల కూలిపోయే దశకు చేరుకుందని, అక్కడే కొత్త ఆస్పత్రి నిర్మాణం చేయాలని జీవో 559,1016లనుపూర్తిస్థాయిలో అమలు చేయాలని, ప్రమాదవశాత్తు గొర్రెలకాపరి మృతిచెందితే 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్‌చేశారు. నగదు బదిలీ ఇవ్వకుంటే రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మ్యాదరబోయిన కరుణాకర్, మాజీ సైనికులు చింత కిష్టఫర్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి తోటరమేష్, ఉల్లి రంజిత్, గుంటిరాజయ్య, పొన్న మల్లయ్య, పొన్నయాకన్న, చెట్కూరి బొందయ్య, చిలువేరు రవి, పులిగిల్ల రాజయ్య, ఎడమ అశోక్, గుంటిరాజు, పొన్నరాజు, మీస శేఖర్ పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ

కాటారం, నవంబర్ 18, ప్రభాతవార్త



మండలంలోని చింతకాని ఉన్నత పాఠశ్యాలలో ప్రాథమిక పాఠశాల కాంప్లెక్స్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో పిల్లల సామర్థ్యాలు పెంపొందించే ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు చేసిన మూల్యంకానికి ఉపాధ్యాయులందరికీ సూచనలను ఇచ్చారు. ఉపాధ్యాయులు మోడల్ లెసన్ వివిధ కృత్యాల ద్వారా బోధించారు. పిల్లల యొక్క సామర్థ్యాలు పెంపొందించే విధంగా బోధన ఉండాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు బాసాని రజిత పేర్కొన్నారు. కాటారం మండల నోడల్ అధికారి మీసా రాజమల్లయ్య, మండల విద్యాధికారి దేవా ఉపాధ్యాయులకు సూచనలు జారీ చేశారు. సమావేశంలో ఆర్పీలు తిరుపతి, సురేష్, సత్యం, మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమదారులకు పట్టాలను నిలిపి వేయాలి

మహముత్తారం, నవంబర్ 18, ప్రభాతవార్త



ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ఎస్సీలకు సంబంధించిన భూములకు హద్దులు చేసి కేటాయించే సమయంలో అక్రమణ దారులైన బీసీలకు పట్టా చేయుట విషయంలో నిలుపుదల చేయాలని మహముత్తారం తహాశీల్దార్ కార్యాలయం వద్ద వజినేపల్లి గ్రామానికి చెందిన ఎస్సీలు వినతిని అందజేశారు. ఇట్టి విషయమై సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలని వారు వేడుకున్నారు.

## రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దూసుకెళ్లాలి

### -బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

కాటారం, నవంబర్ 18, ప్రభాతవార్త

రానున్న గెలుపే లక్ష్యంగా బిజేపికి సంబంధించిన ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా ముందకు సాగాలని బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కాటారం ఐదు మండలాల స్థాయి నాయకుల సమావేశంలో వారు మాట్లాడి దిశ నిర్దేశం చేశారు. బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడం, రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా, గ్రామ స్థాయిలో పార్టీ సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకొని వెళ్లాలని సునీల్ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, మల్కా మోహన్‌రావు, పిలుమారి సంపత్, సిరిపురం శ్రీమన్నారాయణ,, కోయాల్కర్ నిరంజన్, దుర్గం తిరుపతి, పాగే రంజిత్ కుమార్, జిల్లా సీనీయర్ నాయకులు, శక్తికేంద్ర ఇంచార్జులు, పథాధికారులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన మండల అధ్యక్షుడు పొలసాని

గణపురం, నవంబర్ 18, ప్రభాతవార్త



మండలంలోని పరశురాంపల్లి గ్రామానికి చెందిన కడారి శ్యామలకు సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాల మేరకు లబ్దిదారుని చెక్కును టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొలుసాని లక్ష్మీ నరసింహారావు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు ఉడుత సాంభయ్య, తోట సురేందర్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

కాటారం, నవంబర్ 18, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామస్థులు పుట్టభక్తుల రమాదేవి-రాజేషం రూ.20,116లను విరాళంగా అందజేశారు. పుట్టభక్తుల దంపతులకు ఆలయ కమిటీ తరపున శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రధాన కార్యదర్శులు జక్కు మొగిలి, పసుల రాంచందర్, ప్రచార కార్యదర్శి కొట్టె ప్రభాకర్, గడ్డం వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## మనఊరి మనచరిత్ర.. విద్యార్థులే రాయాలి

### - జిల్లా కోఆర్డినేటర్ అబ్రహం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్18:



మన ఊరి మనచరిత్ర విద్యార్థులే రాయాలని మన ఊరు మనచరిత్ర జిల్లా కోఆర్డినేటర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ చరిత్ర డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జె.అబ్రహం అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మన ఊరు మనచరిత్ర రచనపట్ల విద్యార్థులకు, అద్యాపకులకు అవగాహన కల్పించారు. తెలంగాణవ్యాప్తంగా 12467గ్రామాల యొక్క చరిత్ర ఏకకాలంలో రచించే ప్రయత్నంలో భాగంగా విద్యార్థులను భాగస్వాములను చేస్తూ విద్యార్థులకు చరిత్ర పట్ల ఆసక్తి కల్గించడంతో పాటు ఖచ్చితమైన చరిత్రను నిర్మించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జరిపే కృషి అన్నారు. విద్యార్థులచే రచించబడే చరిత్రను జిల్లాలవారీగా ముద్రించి ప్రజలకు అందు బాటులో ఉంచుతారన్నారు. మనచరిత్రను మనం రచించుకునే అవకా శాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీని వాస్, డాక్టర్ వీరన్న, అనిల్‌కుమార్, డాక్టర్ అనురాధ, మహ్మద్ ఖరీం, డాక్టర్ రమేష్‌బాబు, రామతిరుపతి, భాస్కరరావు, సాంబమూర్తి, అశోక్, నాగిరెడ్డి, శిరీష, సతీష్, స్రవంతి, సువర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.




## పోలీస్‌స్టేషన్ ఫోన్ నెంబర్‌లలో మార్పు

గణపురం, నవంబర్ 18, ప్రభాతవార్త

గణపురం మండలంలోని పోలీస్ స్టేషన్ ఫోన్ నెబర్‌లలో మార్పు జరిగినట్లు ఎస్ఐ అభినవ్ తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సమాచారం అందించాలంటే కొత్త ఫోన్ నెంబర్లు అందుబాటులోకి వచ్చాయని, పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ 8712658143, స్టేషన్ హౌజ్ ఆఫీసర్ ఫోన్ నెంబర్ 8712658122 ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మండలంలోని ప్రజలు సమస్యలు ఎదురైతే ఈఫోన్ నెంబర్‌లకు సమాచారం అందించాలని తెలిపారు.

## బిజేపిలో చేరిన శంకరాంపల్లి వాసి

కాటారం, నవంబర్ 18, ప్రభాతవార్త



మండలంలోని శంకరాంపల్లి గ్రామానికి చెందిన దుద్దిళ్ల రాజబాబు శుక్రవారం బిజేపి రాష్ట్ర నాయకులు సునీల్ రెడ్డి సమక్షంలో బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజేపి పార్టీలో చేరారు. సునీల్‌రెడ్డి పార్టీలో చేరిన రాజబాబుకు బిజేపి కండువా కప్పి సాధరంగా స్వాగతించారు. ఈకార్యక్రమంలో జిలనఆల కోశాధికారి దుర్గం తిరుపతి, బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్ కుమార్, చింతకాని ఎంపిటీసీ, మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, పట్టణ అధ్యక్షుడు కొండ రాజమల్లు, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి సకినారం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గురైళ్ల రాకపోకల వేళల్లో మార్పుచేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్18:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ నుంచి సింగరేణి కార్మికులు వివిధ గనులు, డిపార్ట్‌మెంట్లకు విధులకు హాజరయ్యే సమయాల్లో మల్లారం, కూనవరం రైల్వేగేటు వేయకుండా బొగ్గు రైళ్ల రాకపోకల వేళల్లో స్వల్పంగా మార్పులు చేయాలని గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్డీ.నాసర్‌పాషా కోరారు. ఆయన శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రైల్వే అధికారులను సంప్రదించి బొగ్గులోడింగ్‌కు వచ్చిపోయే రైళ్ల రాకపోకల సమయాల్లో మార్పులు చేయాలన్నారు. మూడు షిఫ్ట్‌లలో ఎక్కువసార్లు డ్యూటీలకు వెళ్లే సమయాల్లో రెండుచోట్లా రైల్వేగేటు పడుతుందని, తిరిగి గేట్లు ఎత్తడానికి సుమారు 10 నుంచి 20 నిమిషాలు సమయం పడుతుందని, దీంతో డ్యూటీలకు ఆలస్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో ఎండీ.జైలుద్దీన్, జి.మల్లయ్య, బి.పుల్లయ్య, రామమ్, చారి, లక్ష్మీనారాయణ, నరేష్, నాగరాజు, సందీప్, శ్రీనివాస్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హామీ ఇచ్చేంత వరకూ విరమించేదే లేదు

**వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న దినసరి వర్కర్లు**

**పివో, కలెక్టర్లతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే తాటి**

**స్పందించిన ఏటిడివో**





*దమ్మపేట రూరల్ ,నవంబర్ 18 ప్రభాతవార్త :*

తాము చేస్తున్న నిరసనకు స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు వాటర్ ట్యాంకు పై నుండి ససేమిరా క్రిందికి దిగేది లేదని దినసరి వర్కర్లు భీష్మించుకున్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటలవరకు వాటర్ ట్యాంక్ పైనే ఉన్నారు. తమకు రావాల్సిన జీతాలు రావాలని, రెగ్యులరైజ్ చేయాలని తదితర డిమాండ్లను వర్కర్లు వాటర్ ట్యాంక్ పై నుండే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బైటా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికి 22 రోజులనుండి తమ సమస్యలను తీర్చాలని నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులెవరూ స్పందించడం లేదని అన్నారు. కరోనా సమయం నాటి నుండి వెట్టి చాకిరి చేస్తున్నప్పటికీ ఇంతవరకు జీతాలు సక్రమంగా అందించడం లేదన్నారు. దాదాపుగా 12 నెలల జీతాలు రావాల్సి ఉందని , జీతాలు ప్రతతి నెలా సక్రమంగా ఇవ్వకపోతే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. అందుకే కడుపుమంట ఆగలేక వాటర్ ట్యాంకు ఎక్కి నిరసనకు పాల్పడ్డామన్నారు. న్యాయమైన తమ డిమాండ్లు తీర్చేంతవరకు నిరసన కార్యక్రమం ఆపేదే లేదన్నారు. పిఆర్సి 30 శాతం ఇస్తామని స్వయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించి ఇప్పుడు మమ్మల్ని గాలికి వదిలేసారని అన్నారు. గిరిజన బిడ్డలకు రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ప్రచారాం చేసుకోవడమే తప్ప వాస్తవంగా అవి కార్యరూపం దాల్చడం లేదన్నారు.

**ఒకొక్కరికి 3 లక్షల రూపాయలు పెండింగ్ జీతాలు రావాల్సి ఉంది.**

అశ్వారావుపేట, దమ్మపేట మండలాలలో పనిచేస్తున్న వర్కర్లు దాదాపుగా 65 మంది ఉన్నారు. ఒకొక్కరికి దాదాపుగా 3 లక్షల పైగా జీతాలు రావాల్సి ఉందని దినసరి వర్కర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కరోనా సమయంలో చేసిన డ్యూటీలను 8 నెలలుగా పరిగనించ వలసింది, 6 నెలలుగానే పరిగణిస్తున్నారు. ఎన్ని సార్లో మొరపెట్టుకుంటే గానీ గత రెండు నెలల క్రిందట మూడు నెలల జీతాలు ఇచ్చారు. మిగిలిన జీతాల మాటేమిటి అని దినసరి వర్కర్లు ప్రశ్నిస్తున్నారు.

**పివో, కలెక్టర్లతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే తాటి**



దినసరి వర్కర్ల సమస్యలపై మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందించిన సంగతి గుర్తుంచుకొని , రహదారిపై వెళుతున్న తాటి వెంకటేశ్వర్లు వెంటనే స్పందించారు. వాటర్ ట్యాంక్‌పై నిరసన చేస్తున్న వర్కర్లను చూసి దాదాపుగా గంట సమయం వెచ్చించారు. ముందుగా గిరిజనులతో మాట్లాడి, నిరసన విరమించాలని, వాటర్ ట్యాంక్ లు ఎక్కి ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని కోరారు. చివరికి జిల్లా కలక్టర్, ఐటిడిఏ పివో లతో ఫోన్ ద్వారా మాట్లాడారు. సమస్య తీవ్రతను వారికి వాట్సాప్ ద్వారా తెలియజేశారు. స్పందించిన పివో సమాదానంగా ఘటనా స్థలం వద్దకు ఏటిడివో చంద్రమోహన్ ను పంపిస్తామని చెప్పడంతో వర్కర్లు శాంతియుతంగా చర్చించారు.

**స్పందించిన ఏటిడివో :**

దినసరి వర్కర్ల సమస్యను పరిష్కరించాలని వాటర్‌ట్యాంకులపైకి ఎక్కి నిరసన చేస్తున్న సంగతి పై అధికారుల ద్వారా సమాచారం అందుకున్న ఏటిడివో చంద్రమోహన్ స్పందించారు. వర్కర్లుతో మాట్లాడి ఉన్నతాదికారులకు సమస్యను తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఉన్న కమీషనర్ తదితర ఉన్నతాదికారుల దృష్టికి సమస్యను వివరిస్తామ నడంతో విరమించారు. స్థానిక తహశీల్దార్ స్వామి, జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, యసై శ్రావణ్ కుమార్ ఉన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

*కార్పొరేషన్ ప్రభాతవార్త :*



స్వాతంత్ర సమరయోధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుపల్లి లక్ష్మయ్య(80) ఇటీవల మరణించడంతో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఖమ్మం నగర మాజీ కార్పొరేటర్ వడ్డె బోయిన నర్సింహారావులు మృతిని కుటుంబాన్ని పరామర్శించారు. శుక్రవారం మృతుని నివాసానికి వెళ్ళి లక్ష్మయ్య చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మడుపల్లి లక్ష్మయ్య అకాల మరణం చింతకాని మండల కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి ఆహర్నిశలు కష్టపడేవారని అన్నారు. సంతాపం తెలిపిన వారిలో నాయకులు వి రామేశ్వర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్,బండి శీను, మడుపల్లి నాగేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

# 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటారు

## -జిల్లా కలెక్టర్ అనుదీప్

## -ప్రభుత్వ వైద్యశాలలో ఎన్‌సిడి సెంటర్ ప్రారంభం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ శుక్రవారం సందర్శించారు. వైద్యశాలలో ఏర్పాటు చేసిన ఎన్‌సిడి సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం వైద్యశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇటీవల ఈ వైద్యశాలకు నూతనంగా ఐదుగురు వైద్యులను నియమించడంతో ఈ వైద్యశాలను ప్రత్యేకించి సందర్శించి డాక్టర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా బూర్గంపహాడ్ ప్రభుత్వ వైద్యాశలకు నూతనంగా ఐదుగురు వైద్యులను అప్పటికే ఉన్న ఇద్దరు వైద్యలతో కలిపి ఏడు మంది వైద్యులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వైద్యశాల సూపరెడెంట్ డాక్టర్ నవీన్ ద్వారా వైద్యశాలకు సంబంధించి పలు మౌలిక వసతులు అయినటువంటి వాటిని కాగిత రూపంలో తీసుకున్నారు. రోగులకు సరిపడా బెడ్లు లేవని వైద్యశాలను ఆధునికరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఆపరేషన్ ధియేటర్ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి అనిన రకాల ఆపరేషన్లు చేసేలా చూడాలని డిసిహెచ్‌ఎస్‌ను కోరారు. ఓపి గది త్రి ఫేస్ కరెంటు ఆపరేషన్ థియేటర్లో ఎయిర్ కండిషన్ వంటి పలు సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అలాగే మిగిలిన వసతులకు సంబంధించి నిధులను సమకూర్చి త్వరితగతిన పనులను పూర్తి చేయించాలని డిసిహెచ్‌ఎస్ రవికుమార్‌ను ఆదేశించారు. అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు వైద్యులు అందుబాటులో ఉన్నందున మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్యశాలలో రోగులకు మంచి భోజనం అందించాలని డాక్టర్లకు సూచించారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక గ్రామపంచాయతీ వైద్యులకు టాయిలెట్ల్ ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వైద్యశాలలో ప్రసూతి సేవలు అందించేందుకు గైనకాలజిస్ట్‌ను నియమించేలా చర్యలు తీసుకోవాలని డిసిహెచ్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సరిపూర్ స్వప్న, తహాసీల్దార్ భగవాన్‌రెడ్డి, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐఎస్ఎల్ టోర్నమెంట్లు త్వరగా అయ్యేవిధంగా చూడాలి

## -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

*భద్రాచలం ప్రభాతవార్త:*



ఈనెల 28 నుండి సిక్స్ ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్లు అన్ని కేటగిరీలకు సంబంధించి క్రీడలు సాధ్యమైనంత తొందరగా ఫైనల్ మ్యాచ్లు 29 వరకు అయ్యే విధంగా చూడాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఏలోని కాన్ఫరెన్స్ హాలులో క్రీడలకు సంబంధించి ఏర్పాట్లు ఏ విధంగా జరగాలో సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాల్వంచ కిన్నెరసానిలో జరుగు సిక్స్ ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్లకు సంబంధించి అన్ని క్రీడా స్థలాలు 27వ తేదీ నాటికి పూర్తి అయ్యి క్రీడలకు సంబంధించిన విద్యార్థినీ, విద్యార్థులు శిక్షణ తీసుకోవడానికి అనుకూలంగా సిద్ధం చేయాలని ఈనెల 28 నుండి పూర్తి స్థాయిలో వివిధ క్రీడలకు సంబంధించిన అండర్ 14, 17, 19 విద్యార్థులకు వారి వారి క్రీడలకు సంబంధించి ఆటలు సమయాను కూలంగా ఆడిపించి ఎక్కువ శాతం చిన్న స్థాయి క్రీడలు 29వ తారీఖు నాటికి తప్పనిసరిగా ఫైనల్ మ్యాచ్ అయ్యే విధంగా చూసి కబడ్డీ, వాలీబాల్, ఫుట్బాల్, హాకీ చివరి రోజు సమయ భావాన్ని బట్టి ప్రారంభించుకోవాలని అలాగే ఆర్చరీ అథ్లెటిక్స్ ఒక రోజున్నరలో పూర్తి కావాలని ఆటుల ప్రారంభానికి ముందు ఏ క్రీడల్లో అయితే విద్యార్థులు పాల్గొంటున్నారో వారి యొక్క క్రీడా స్థలంలో విద్యార్థులు అందుబాటులో ఉండే విధంగా సంబంధిత కోచులు, పీడీలు, పీఈటీలు చూసుకోవాలని అలాగే క్రీడలు జరుగు ప్రదేశాలలో తప్పనిసరిగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించే విధంగా సంబంధిత సొసైటీకి సంబంధించిన సభ్యులు చూసుకోవాలని ముఖ్యంగా మంచినీటి సౌకర్యం, వైద్య సౌకర్యం, పాలు, అరటి పండ్లు, బూస్ట్ ప్రత్యేకించి ఏర్పాటు చేయాలని అన్నారు. క్రీడలు జరుగు ప్రదేశాలలో విఐపిలతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, చుట్టుపక్కల పాఠశాలల విద్యార్థులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి క్రీడలు తిలకించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అందుకు సంబంధిత సొసైటీ సభ్యులు చూసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థినిలను మాత్రం కిన్నెరసానిలో వసతి ఏర్పాటు చేయాలని, వారికి ప్రత్యేక వసతులు కల్పించి మహిళ ఉపాధ్యాయులను ఉంచాలని, అలాగే బాలురకు పాల్వంచలో ప్రత్యేక వసతి సౌకర్యాలుతో పాటు వారికి సరిపడా టాయిలెట్స్, బాత్రూంలు శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోఆలని అందుకు సిబ్బందిని అందుబాటులో ఉంచి శానిటేషన్ పరంగా కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, క్రీడల అధికారి వీరునాయక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిప్యూటీ డిఎంహెచ్ఓ రవిబాబు, ఏటీడీవోలు భద్రాచలం, ఇల్లందు, ఖమ్మం నరసింహారావు, రూపా, దేవి, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోటలో పీవోడబ్ల్యు రాష్ట్ర మహాసభలు

**- ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి. సంధ్య**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 18, ప్రభాతవార్త:*

అనునిత్యం మహిళల భద్రత విషయంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని ఇప్పటికే అనేకచోట్ల దాడులు, అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నప్పటికీ కఠినమైన నిర్ణయాలు తీసుకోకపోవడం వలన మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి. సంధ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సంఘం కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జనవరి 28,29 తేదీలలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రగతిశీల మహిళా సంఘం మహా సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. సుభద్ర, సహాయ కార్యదర్శి ఊకె పద్మ, ఉపాధ్యక్షులు ఐలమ్మ, సరళ, నిర్మల, నర్సక్క, అనూరాధ, లక్ష్మి, రాములమ్మ, సుగుణ, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులను మోసం చేయవద్దు

**- ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 18, ప్రభాతవార్త:*

ఎంతో కష్టపడి ధాన్యాన్ని పండించి కొనుగోలు కేంద్రానికి తీసుకవస్తే కొంతమంది మోసాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డు ఈదులపూసపల్లిలోని సహకార సంఘం (సొసైటీ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా సరే రైతులను మోసం చేస్తే అలాంటివారికి ఖచ్చితంగా పాపం తాకుతుందని ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా రైతులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నాయిని రంజిత్, మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, ఎంపీపి భూక్యా మౌనిక, సొసైటీ వైస్ చైర్మన్‌తో పాటు వార్డు కౌన్సిలర్ వెన్నం లక్ష్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, మార్కెట్ వైస్ చైర్మన్ సూదగాని మురళి, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు, పాల్గొన్నారు.



## ఆర్థిక సమానత్వం కోసం అన్ని శక్తులతో కలిసి పనిచేస్తాం

**- మాలమహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్**

*నెల్లికుదురు, నవంబర్ 18, ప్రభాతవార్త:*

సమాజంలో ఆర్థిక సమానత్వం కోసం జాతీయ మాలమహానాడు అన్ని శక్తులతో కలిసి పనిచేస్తుందని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఆయన మాట్లాడుతూ కులాల మధ్య చిచ్చు పెడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయం చేస్తుందని సంపన్న వర్గాల సామాజిక, రాజకీయ ముఖచిత్రం మారాలంటే భూమిని జాతీయం చేయాలన్నారు. కేంద్రంలోని అధికారంలో ఉన్న బిజెపి మహిళల బిల్లులు కులగణన నేటికీ చేపటకపోవడం దారుణమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి సామాజిక వర్గాలతో కలిసి ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ ఫోరం చైర్మన్ వెంకటస్వామి గౌడ్, మాలమహానాడు రాష్ట్ర పోలిట్ బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ల గుట్టయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గుర్రాల లింగయ్య, మండలాధ్యక్షులు కారం ప్రశాంత్, బొడ్డుపల్లి అశోక్, దాసరి యాకయ్య, యాకాంతం, రమేష్, మురళి, రాజన్ బాబు, ఉప్పలయ్య, సంజీవ, అనిల్, పాల్గొన్నారు.



## విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- జెడి. డా॥ రాజేంద్ర సింగ్**

*మరిపెడ, నవంబర్ 18, ప్రభాతవార్త:*

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులపై అధ్యాపకులు ప్రత్యేక దృష్టి పెట్టినప్పుడే వారు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని ఉన్నత విద్యామండలి జాయింట్ డైరెక్టర్ డా॥ రాజేంద్ర సింగ్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల పరిసరాలను విద్యార్థుల, అధ్యాపకుల హాజరు పట్టికను పరిశీలించారు. అధ్యాపకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ కళాశాల విద్య కమీషనర్ ప్రవేశపెట్టిన యువతరంగ్ జిజ్ఞాస, టిఎస్‌కెసి వంటి కార్యక్రమంలో విద్యార్థులు భాగస్వాములై ఉన్నతస్థాయికి ఎదిగి కన్న తల్లిదండ్రులకు చదువులు నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రేమలత, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల వైపు గ్రామీణ యువతను ప్రోత్సహించాలి

*గార్ల, నవంబర్18 ప్రభాతవార్త:*

గ్రామాలలో క్రీడామైదానాలను ఏర్పాటు చేసి యువతను క్రీడల వైపు ప్రోత్సాహించాలని నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టి నాయకురాలు, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యువత ఆటలలో రాణించాలని ఆకాంక్షిస్తు శుక్రవారం సీతంపేట గ్రామంలో యువతకు వాలీబాల్ నెట్, బాలు, వివిధ ఆటవస్తువులను అందించి ప్రోత్సహించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు యువత చదువుతో పాటు క్రీడలలో కూడ రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసమే కాకుండా శరీరధారుఢ్యం మెరుగుదలకు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. క్రీడలు, గ్రామీణ క్రీడలను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. యువత చెడు వ్యసనాలకు, చెడుమార్గాలలో పయనించకుండా క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయని అందుకు ప్రభుత్వం గ్రామాలలో క్రీడామైదాల ఏర్పాటుకు నిధులు కెటాయించి యువతను క్రీడలవైపు ప్రోత్సహించాలన్నారు. ఈకార్యక్రమంలో సీతంపేట గ్రామశాఖ అద్యక్షులు గుగులోత్ వీర్యా, బొర్ర శ్రీరాములు, దేవ్‌సింగ్, ధరియా, మోహన్‌రెడ్డి, గట్టు సాయన్న, బాణోత్ వీర్యా, యూత్ చీమల మనోజ్, నవీన్, పూర్ణచందర్, చరణ్, అచ్యుత్, మధు, తదితరులున్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

*గార్ల, నవంబర్18 ప్రభాతవార్త:*

పార్టిలో రాజకీయంగా నియంత పోకడలు అవలంభిస్తున్న తీరుపై పార్టిలో ఇమడలేమని పార్టికి రాజీనామా చేస్తున్నట్లు పత్రికా సమక్షంలో రాజకయంగానే విమర్శించానే తప్పా వ్యక్తిగతంగా విమర్శించినట్లు ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీచైర్మన్, తెలంగాణ మలిదశ ఉద్యమనాయకులు భూక్య నాగేశ్వరావు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఎమ్మెల్యేను, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌ను విమర్శించే స్థాయి లేదంటు టిఆర్ఎస్ పార్టి మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ చేసిన ఆరోపణలను ఖండించారు. గత20 సంవత్సరాలకు పైగా పార్టివ్యవస్థాపకం నుండి పార్టిలో ఉంటు జెండాను మోస్తు పార్టి బలో పేతానికి ఎంతగానో కృషి చేశామని, తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్రపోషించి పోలీస్‌లాఠిదెబ్బలు, కేసులపాలై జైలుజీవితం గడిపామని, పార్టినే నమ్ముకొని జీవిస్తున్న కార్యకర్తలు, నాయకులను నియోజకవర్గం వితంపోకడలకు పోతు విస్మరించడం జరుగుతుందని ఆరోపించానన్నారు. స్వరాష్ట్రం కోసం పార్టి జెండాను పట్టి పోరాడిన దాకలాలు లేని వారు నన్ను విమర్శించడం మానుకోవాలన్నారు. వ్యక్తిగత విమర్శలు చేయలేదని పార్టిలో ఉద్యమకారులకు, పార్టిని నమ్ముకున్న కార్యకర్తలకు సముచిత స్థానం ఇవ్వకుండా చేస్తున్న గ్రూపురాజకీయాలు మనుకోవాలని ఆరోపించారు.



## విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

**- తహశీల్దారు పిల్లి రాంప్రసాద్**

*మరిపెడ, నవంబర్ 18, ప్రభాతవార్త:*

ఉపాధ్యాయులు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు నిరంతరం కృషి చేయాలని తహశీల్దారు పిల్లి రాంప్రసాద్ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాంపురం పాఠశాలలో ఉపాధ్యాయులు తేళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనవిజ్ఞాన వేదిక చెకుముఖి సైన్స్ సంబరాల ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో తరచుగా విజ్ఞాన వేదికలను ఏర్పాటుచేయాలన్నారు. అప్పుడే విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య, సుభాష్, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, శ్రీశైలం, ఇందిర, నిర్మల, ఫిరోజ్‌ఖాన్, నగేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన నాక్ బృందం

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 18, ప్రభాతవార్త:*

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్‌లు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వచ్చిన నాక్ పీర్ బృందం సభ్యులైన ప్రొ॥ రాఘవేంద్ర, మువ్వా విజయలక్ష్మి, బోడ చైతన్యలకు స్వాగతం పలికి డిగ్రీ కళాశాలకు నాక్ గుర్తింపు ఇచ్చి అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థులు పెరుగు కుమార్, రేషంపల్లి నవీన్, పాల్గొన్నారు.

## అర్హులైన పోడు రైతులకు న్యాయం చేయాలి

### ఎఫ్ఆర్సీ కమిటీ ఆధ్వర్యంలో వినతి

*ఏటూర్నాగారం, నవంబర్ 18, ప్రభాతవార్త:*
ఏటూర్నాగారం మండలం మానసపల్లి, కోడిపుంజుల అంగడి ప్రాంతాలో నిరుపేదలు పోడు భూములు సాగు చేసుకుంటున్నారని అట్టి భూములకు సర్వే నిర్వహించి అర్హులైన నిరుపేద రైతులకు న్యాయం



చేయాలని శుక్రవారం జరిగిన గ్రామ సభలో ఎఫ్ఆర్సీ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు చిటమట రఘు శివకుమార్లు అధికారులకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పోడు రైతుల భూములకు సర్వే నిర్వహించి హక్కు పత్రాలు కల్పిస్తామని చెప్పడంఅభినందనీయమని కొన్ని అనివార్య కారణాల వల్ల పైన తెలిపిన ( ప్రాంతాలలో పోడు భూములకు సర్వే నిర్వహించి రైతులను ఆదుకోవాలని కోరారు. మానసపల్లి, కోడిపుంజుల అంగడి ప్రాంతాలో పోడు రైతులు నాన్ ఇన్ పొజిషన్ సాగులో లేరని నమోదు చేయడం ద్వారా అర్హులైన రైతులు భూములలో సర్వే నిర్వహించక పోవడంతో రైతులు నష్టపోవడం జరిగిందన్నారు. ఈ ప్రాంత భూములలో మూడు తరాలుగా తాత ముత్తాతల నుంచి పోడు వ్యవసాయం చేసుకొని అటవీశాఖ అధికారులు అడ్డుకోవడంతో ఇక్కడి భూములు కొంత కాలంగా సాగుకు నోచుకోకుండా ఉన్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. ఇట్టి భూములలో తరతరాలుగా సాగు చేయడం జరిగిందని ఆధారాలతో సహా వెల్లడించడం జరిగింది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సర్వే నిర్వహించి నిరుపేద పోడు రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాడి చర్ల సాంబయ్య, తిప్పనపల్లి సుదర్శన్, మందపల్లి చంద్రయ్య, వావిలాల ముత్తయ్య, ఖాజా పాషా, దాసరి కృష్ణ, వావిలాల జనార్ధన్, రమేష్, బాబురావు, జై జంపుల సమ్మయ్య, పాల్గొన్నారు.

## బంజరుపల్లి పాఠశాలకు పుస్తకాలు బహుకరణ

### ప్రియనేస్తం ట్రస్టు ఫౌండర్ దాతృత్వం

*ములుగు, నవంబర్ 18, ప్రభాతవార్త :*
ములుగు మండలంలోని బంజరుపల్లి పాఠశాలకు ప్రియనేస్తం ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పింగిలి నాగరాజు గ్రంథాలయానికి పుస్తకాలు అందజేశారు. విద్యార్థుల్లో పఠనా నైపుణ్యం అభివృద్ధి చేయడానికి గ్రంథాలయ పుస్తకాలు దోహదపడతాయానే ఉద్దేశ్యంతో రూ. 7 వేలు విలువచేసే 100 పుస్తకాలను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు సానికొమ్ము




వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ పుస్తకాలు తొలిమెట్టు కార ్యక్రమ నిర్వహణలో ఉపయోగపడతాయని అన్నారు. ఈ క్యాక్రమంలో ఉపాధ్యాయురాలు మద్రిపల్లి శ్రీలత, చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శ్రీహరి, ఎస్ఎంసి చైర్మన్ వనం సారయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.త

## నపంచాయితీలో దోమల నివారణకు ఫాగింగ్

*గార్ల, నవంబర్18 ప్రభాతవార్త:*
ప్రజలు సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం దోమల నివారణకు పంచాయితీ సిబ్బందితో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ ఫాగింగ్ నిర్వహణను పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పంచాయితీ పరిధిలో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పంచాయితీకి సహకరించాలన్నారు. మురుగు నీరు నిలువ ఉండకుండా, చెత్తాచెదారం రోడ్లపై వేయకుండా పంచాయితీ సిబ్బంది ట్రాలీలను వినియోగించుకొని స్వచ్ఛతను పాటించాలని కోరారు. పంచాయితీ పరిధి 14వార్డులలో దోమల నివారణ ఫాగింగ్ నిర్వహించడం జరుగుతందన్నారు. దోమతెరలను ఉపయోగించి దోమల భారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కుమారస్వామి, వార్డు సభ్యులు, పంచాయితీ సిబ్బంది ప్రేమ్, సైజాద్, తదితరులున్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించాలి

*గార్ల, నవంబర్18 ప్రభాతవార్త:*
గత 5రోజులుగా మంచినీరు సరఫరా లేక గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే మంచినీటి సమస్యను పరిష్కరించాలని న్యూడెమక్రసి గ్రామకార్యదర్శి సిహెచ్ గణేష్ డిమాండ్ చేశారు. మంచినీటిని సరఫరా చేయాలని శుక్రవారం గోపాలపురం గ్రామంలో గ్రామస్తులతో కలిసి



ఖాళీబిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామంలో ఉన్న ఒకటి రెండు చేతిబోరు పంపులు మరమ్మతులు లేక మూలనపడ్డాయని, అటు మిషన్ భగీరధ నీటి సరఫరా కూడ లేదని దీంతో మంచినీటి కోసం గ్రామస్తుల అవస్థలు అంతా ఇంతా కాదని ఆవేధన వ్యక్తం చేశారు. పంచాయితీ అధికారులు నిర్లక్ష్యం వహించక తక్షణమే నీటిసరఫరా చేసి గ్రామస్తుల ఇబ్బందులను తొలగించాలని కోరారు. ఈకార్యక్రమంలో వెంకన్న, వెంకయ్య, సుమలత, సంజయ, యశోదమ్మ, సావిత్రమ్మ, ఉపేంద్ర, తదితరులున్నారు.

## శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా కార్తీక దీపోత్సవం

*గార్ల, నవంబర్18 ప్రభాతవార్త*
మండల కేంద్రంలోని శ్రీభవానీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో దశమి శుక్రవారం సాయంత్రం మహిళలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కార్తీక దీపోత్స వం నిర్వహించారు. కార్తీమాసోత్స వాలలో భాగంగా కార్తికమాస ం శివుడికి ఎంతో ఇష్టమైన మాసం కావడం స్థానిక భవానిసమేత రామలింగస్వామి ఆలయంలో అర్చకులు నంగునూరి ప్రవీణ్కుమార్ శర్మ వేదమంత్రోత్స రణలతో భక్తులతో శివుడికి రుద్రాభిషేకం, బిల్వార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అత్యధికంగా మహిళలు పాల్గొని



ఆవరణంలో మట్టిదీపాలలో నూనెవత్తులు వేసి శివలింగ త్రిశూలాకారం, శివపార్వతుల ఆకారం, ఓంకారం వివిధ రూపాలలో దీపాలను వెలిగించి దీపోత్స వం ఘనంగా నిర్వహించి స్వామివారికి సమర్పించి తమ మొక్కులను తీర్చుకొని, కుటుంబాలను ఆరోగ్యంగా, ఆర్ధికంగా సుఖశాంతులతో ఉండేవిధంగా చూడాలని ఆపరమేశ్వరుడిని కోరుకున్నారు. దీపం జ్యోతి పరబ్రహ్మా.. దీపంజ్యోతి మహేశ్వర దీపేనా సాద్యతే సర్వం. సంధ్యాదీపం నమోస్తుతే. మహవిష్ణువుతో సమానమైన దేవుడు, గంగతో సమానమైన తీర్థం, కార్తిక మాసంతో సమానమైన మాస ం లేదని అంటారని అర్చకులు వివరించారు. ఈకార్యక్రమంలో అత్యధికంగా మహిళలు పాల్గొన్నారు.



## తొర్రూరు వార్త

## ఓటరునమోదుపై అవగాహన కల్పించిన ఆర్డీవో

*స్టేషన్ఘన్పూర్, నవంబరు18 ప్రభాతవార్త :*
రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కృష్ణవేణి, స్టేషన్ఘన్పూర్ తహసీల్దార్



పూల్సింగ్ చౌహాన్ ప్రత్యేక ఓటర్లనమోదు కార్యక్రమంలో భాగంగా ఘనపూర్మండలంలోని విద్యాజ్యోతి డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల అలాగే ఆదిత్య ప్రైవేట్ ఐటీఐ కళాశాలల్లో శుక్రవారం సమావేశం నిర్వహించి కళాశాల సిబ్బందికి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ 2023,జనవరి 1నాటికి 18సంవత్స రాలు నిండిన వారందరు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు. కావు ఓటు నమోదు పత్రాలను నింపి రెవెన్యూ సిబ్బందికి ఇవ్వాలని సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఓటరు నమోదు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐలు అర్జున్, రవీందర్, వీఆర్ఏ రాము, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేరాజయ్యకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన లింగాలఘణపురం తెరాస నాయకులు

*లింగాలఘణపురం, నవంబరు18 ప్రభాతవార్త :*
లింగాలఘణపురం మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య-ఫాతిమా మేరీలను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి



పుష్పగుచ్ఛం అందించి వివాహ వార్షికోత్స వ శుభాకాక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్రెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్ బస్వగాని శ్రీనివాస్, మండల సమన్వయ కర్త బొల్లంపల్లి నాగేందర్, దిశకమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ సిద్దుగౌడ్, మండల అధికార ప్రతినిధి బోయిని రాజు, కుందారం ఉపసర్పంచ్ ఆగరాజు, బైరి యాకన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యమైనట్లు పోలీస్స్టేషన్లో ఫిర్యాదు

*గార్ల, నవంబర్18 ప్రభాతవార్త:*
వివాహిత అదృశ్యమైన సంఘటన మండల పరిధి సీతంపేట గ్రామంలో జరిగింది. ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి సీతంపేట గ్రామానికి చెందిన వివాహిత లకావత్ మౌనిక గత 6సంవత్స రాల క్రితం ఖమ్మంజిల్లా కామేపల్లి మండలం కెప్టెన్ బంజరా గ్రామానికి చెందిన లకావత్ నరసింహా అనే వ్యక్తితో వివాహవ జరిగిందని, కొంతకాలం కాపురం సజావుగానే కొనసాగిందని తెలిపారు. భార్యభర్తల మద్య గొడవలు రాగా రెండు నెలల క్రితం సీతంపేటలోని తన పుట్టింటి వచ్చింది. ఈనెల14న రాత్రి అందరు నిద్రిస్తున్న సమయంలో మౌనిక ఇంటినుండి కనబడకుండా పోయిందని తెలిపారు. బంధువుల, సన్నిహితుల ఇండ్లలో ఆరాతీయగా ఆచూకి లభించలేదని, మౌనిక భర్త నర్సింహా దగ్గరి బంధువు లకావత్ రాందాస్ తీసుకొని వెళ్ళి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తు వివరాలను పేర్కొని మౌనిక తల్లి భూక్యకైక శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేసినట్లు, అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పెర్కొన్నారు.

## టై బెల్టులు అందజేసిన ఉపాధ్యాయుడు

*గూడూరు, నవంబర్ 18, ప్రభాతవార్త*

పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఏకరూప దుస్తులకు మరింత అందాన్ని తేవాలనే సంకల్పంతో ఆ పాఠశాల ఉపాధ్యాయుడు తన



స్వంత డబ్బులు వెచ్చించి టై, బెల్టులు, ఐడి కార్డులు అందజేసిన సంఘటన మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెం గ్రామంలో జరిగింది. తమ పాఠశాల విద్యార్థులను హుందాగా చూడాలనే ప్రేమాభిమానాలు ప్రదర్శిస్తున్న ఈ ఉపాధ్యాయుడు వారి అవసరాలను గుర్తెరిగి వాటిని పూర్తి చేస్తున్నాడు. పాటిమీదిగూడెం మండల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న వాంకుడోతు గోపినాథ్ పాఠశాల కొరకు ఏదైనా చేయాలనే తపనతో వ్యవహరిస్తున్న క్రమంలో ఇటీవల మధ్యాహ్నభోజనం కొరకు ప్లేట్లు పంపిణీ చేయగా ఇప్పుడు టై బెల్టులు పంపిణీ చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. పాఠశాలకు చెందిన సుమారు 20 మంది విద్యార్థులకు ప్రభుత్వం నుండి యూనిఫాం సరఫరా చేయగా డ్రెస్ అప్పియరెన్స్ కొరకు పాఠశాలలో శుక్రవారం వారికి టై బెల్టులు, ఐడి కార్డులు అందజేసాడు.

## గూడూరులో బిజెపి నిరసన

*గూడూరు, నవంబర్ 18, ప్రభాతవార్త*

బిజెపి జిల్లాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి గూడూరులో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన



కార్యక్రమంలో బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్ నాయక్, బిజెపి జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావులు మాట్లాడుతూ బిజెపి ఎంపి అర్వింద్‌కుమార్‌పై టిఆర్‌ఎస్ దాడిని ఖండిస్తున్నామన్నారు. మునుగోడులో ఎదురైన అనుభవాన్ని జీర్ణించుకోలేని టిఆర్‌ఎస్ గూండాలు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని, ఇదే విధంగా వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ కుటుంబానికి ప్రజలే బుద్ది చెపుతారన్నారు. ఈ సందర్భంగా రోడ్డుపై ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్నతో పాటు బిజెపి దాని అనుబంధ సంఘాల జిల్లా, మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.


## గూడూరు మండలానికి ఐటిడిఎ రోడ్లు

*గూడూరు, నవంబర్ 18, ప్రభాతవార్త*

మండలంలోని పలు గ్రామాలకు ఐటిడిఎ ద్వారా బిటి రోడ్ల నిర్మాణ పనులు మంజూరైనట్లు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించి బిటి రోడ్ల నిర్మాణం కొరకు ఐటిడిఎకు ప్రతిపాదనలు పంపిన క్రమంలో మొత్తం రూ.18.04 కోట్ల అంచనా వ్యయంతో 16 బిటి రోడ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో గూడూరు మండలంలో రూ.7.41 కోట్ల అంచనా వ్యయంతో 9 రోడ్లు మంజూరైనట్లు తెలిపారు. మండలంలోని రాజనపల్లి నుండి అర్పనపల్లి, ఎన్‌హెచ్ రోడ్డు నుండి కోడిపుంజుల తండా మీదుగా దామరవంచ ఎక్స్‌రోడ్ వరకు, ఎన్‌హెచ్ రోడ్డు నుండి రేగడితండా మీదుగా ఏపూరు, మచ్చర్ల నుండి మల్లన్నగుడి వరకు, గాజులగట్టు నుండి పాటిమీదిగూడెం, గాజులగట్టు నుండి కొత్తతండ వరకు, పాపయ్యపేట పిఆర్ రోడ్డు నుండి చిర్రకుంటతండా వరకు, దామరవంచ నుండి లక్ష్మీతండా వరకు, భూపతిపేట నుండి కారంపాడితండా వరకు బిటి రోడ్లు మంజూరు చేయడం జరిగిందని, త్వరలో ఈ పనులు ప్రారంభించి ఉపయోగంలోకి తెస్తారని ఎమ్మెల్యే తెలిపారు.

## ముదిరాజ్‌మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా దుర్గేష్

*కేసముద్రం, నవంబర్ 18, ప్రభాతవార్త*



ముదిరాజ్‌మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా కేసముద్రం మండలానికి చెందిన నీలం దుర్గేష్ నియామకమయ్యారు. ఈమేరకు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండ ప్రకాష్ శుక్రవారం నియామకపు ఉత్తర్వులు అందజేసారు. తనపై నమ్మకం ఉంచి తనకు రాష్ట్ర బాధ్యతలు అప్పగించిన అధ్యక్షుడికి ఈ సందర్భంగా దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ది కొరకు, ముదిరాజ్‌ల సంక్షేమం కొరకు నిత్యం పని చేస్తానని అన్నారు.

## ఓటరు నమోదుపై అవగాహన కలిగించాలి

*కేసముద్రం, నవంబర్ 18, ప్రభాతవార్త*

ఓటరు నమోదు గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించి తమ ఓటర్ల జాబితాలో తమ పేరు నమోదు చేసుకునేలా చేయాలని నేషనల్ హ్యూమన్‌రైట్స్ మండలశాఖ వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ కోరారు. కేసముద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునే విధంగా చూడాలని, ఇందుకొరకు అన్ని జూనియర్ కళాశాలల్లో ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాలలో బూత్ లెవల్ అధికారుల ద్వారా ఇంటింటికి ఓటరు నమోదు గురించి ప్రచారం నిర్వహించాలన్నారు. అధికారులు ఈ దిశగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## విద్యార్థులకు వాటర్ బాటిళ్ల పంపిణీ

*కేసముద్రం, నవంబర్ 18, ప్రభాతవార్త*

మండలంలోని అయ్యగారుపల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వడ్డిరాజు నారాయణ మహిళా కళాశాల కన్వీనర్ పొన్నం కవిత ఆధ్వర్యంలో



మంచినీటి బాటిళ్లను పంపిణీ చేసారు. ఈమేరకు శుక్రవారం ఆ పాఠశాలలో వ్యక్తిగత పరిశుభ్రతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కవిత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని తద్వారా వ్యాధులు దరి చేరకుండా చూసుకోవచ్చన్నారు. అంటు వ్యాధులు సంక్రమించే అవకాశం ఉండదన్నారు. చేతులు శుభ్రంగా కడిగిన తర్వాతనే ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నిరంజన్, ఎస్ఎంసి చైర్మన్ మెట్టు వీరన్న, మహిళా కళాశాల సభ్యులు ముసుగు ఇందిర, బండారు జయశ్రీ, బండారు దివ్య, రమ, సంధ్య, శైలజ, పాల్గొన్నారు.

## 50ఏళ్లు దాటిన హమాలీకార్మికులకు పెన్షన్ ఇవ్వాలి

*పాలకుర్తి, నవంబరు18 ప్రభాతవార్త :*

50సంవత్సరాలు దాటిన హమాలీ కార్మికులకు ప్రభుత్వం నెలకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల సోమన్న అన్నారు. శుక్రవారం మండలంలోని కోతులబాద్, తొర్రూరు గ్రామాలలో హమాలీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ హమాలీ కార్మికులకు ప్రమాదబీమా పదిలక్షల రూపాయలు ఇవ్వాలని, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. హమాలీ కార్మికుల సంక్షేమంకోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఈనెల 20న జనగామలో జరిగే సీఐటీయు జిల్లా తృతీయ మహాసభకు కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇస్తారి అంజయ్య, సోమయ్య, రమేష్, ఎల్లయ్య, జలగం రవి, మహేందర్, వెంకటయ్య, విజయేందర్, సుధాకర్, బి.రవి, యాకస్వామి, రాములు, బి.ఎర్రయ్య, మల్లయ్య, కాసయ్య, కొమురయ్య, ఎం.హరీష్ పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

*కేసముద్రం, నవంబర్ 18, ప్రభాతవార్త*

మండలంలోని దనసరి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు



కేం ద్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. రైతులు ఆత్మగౌరవంతో బ్రతకాలనే లక్ష్యంతో వ్యవసాయాన్ని లాభసాటి రంగంగా మార్చేందుకు సిఎం కెసిఆర్ రాష్ట్రంలో అనేక రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో వందశాతం ఫలితాలకోసం కృషిచేయాలి

### -డీటీడీవో ప్రేమకళ

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు18 ప్రభాతవార్త :*

రానున్న పదవ తరగతి పరీక్షలలో వందశాతం ఫలితాలు సాధించుటకోసం ఉపాధ్యాయులు విద్యార్థినీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిస్ట్రిక్ట్ ట్రైబల్ డెవలప్‌మెంట్ అధికారి ప్రేమకళ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమపాఠశాలను ఆమె సందర్శించారు.



ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబరు నెల వరకు పదవ తరగతి సిలబస్ పూర్తిచేయాలని బోధన సిబ్బందికి సూచించారు. విద్యార్థినిలకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థినీలకు రావాల్సిన యూనిఫాం, హెల్త్‌కిట్స్ అతి త్వరలో అందించనున్నట్లు తెలిపారు. వందశాతం ఫలితాలు కొరకు కృషిచేయాలని ఒకవేళ ఏ ఒక్క విద్యార్థిని ఫెయిల్ అయినట్లయితే ఆ సబ్జెక్ట్ టీచర్‌పై శాఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా విద్యార్థినిలు పట్టుదలతో చదివి 10కి 10 జీపీ ఏ సాధించాలని తెలిపారు. సమావేశంలో ఏసీఎంవో ఎల్.శ్రీరాములు, ప్రిన్సిపాల్ ధరావత్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఐటీయు జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

*జఫర్‌గడ్, నవంబరు18 ప్రభాతవార్త :*

జనగామలో సీఐటీయు జిల్లా తృతీయ మహాసభ నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభకు కార్మికులందరు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయు మండల కార్యదర్శి యాతం సమ్మయ్య కోరారు. శుక్రవారం జఫర్‌గడ్ మండలకేంద్రంలో సీఐటీయు జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయు నాయకులు ఆకుల సారంగం, యాకయ్య, సోమయ్య, సతీష్, రామచంద్రం, సిద్దం సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు, చిన్నారులకు
# రక్షణ కవచం ఉమెన్ సేఫ్టీ వింగ్
### జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

**మహబూబాబాద్, నవంబర్ 18, ప్రభాతవార్త:** జిల్లాకేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్సు హాలులో జిల్లా ఉమెన్ సేఫ్టీ వింగ్, షీటీమ్స్, భరోసా, చైల్డ్‌వెల్ఫేర్ వారితో ఉమెన్ సేఫ్టీ, ప్రొటెక్షన్, పోక్సో యాక్టు రూల్స్, రేప్‌లాస్‌కు సంబంధించిన జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీటీమ్స్, భరోసా సెంటర్స్ మహిళలు, చిన్నారులకు ఒక రక్షణ కవచంలా ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తాయన్నారు. ప్రత్యేకంగా మహిళల కోసమే



షీటీమ్స్, భరోసా సెంటర్ 24 గంటలు పనిచేస్తున్నాయన్నారు. అంతేకాకుండా చిన్నారులకు, యువతులకు భద్రత కల్పించడమే ప్రధాన భాద్యతని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలకు ఎక్కడికి వెళ్లకుండా ఒకటే చోట న్యాయం జరిగేలా భరోసా సెంటర్స్‌లో వాతావరణాన్ని కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉమెన్ సేఫ్టీవింగ్ అడిషనల్ ఎస్పీ పి. అశోక్, టెక్నికల్ డైరెక్టర్ మమతా రఘువీర్, డీఎస్పీ సదయ్య, కోఆర్డినేటర్ ఇన్‌స్పెక్టర్ మోహన్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార లోపాలను సరి చేసేందుకు భాధ్యతతో పనిచేయాలి
### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



**కురవి, నవంబర్ 18, ప్రభాతవార్త:** చిన్నారులలో పౌష్టికాహార లోపాలను సరిచేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5 సం॥లలోపు చిన్నారులలో పౌష్టికాహార లోపాలను గుర్తించి దానిని సరిచేసేందుకు గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు అవగాహన సదస్సును నిర్వహించి ప్రతి ఒక్కరు తమ వంతు పాత్రను పోషించాలన్నారు. జన్యులోపాలతో చిన్నపిల్లలు పౌష్టికాహార లోపాలతో బాధపడటానికి కారణం బాల్యవివాహాలని, జన్యు సంబంధమైన లోపాలు పిల్లలలో రాకుండా ఉండేందుకు గాను ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులు, ప్రతి ఒక్క శిశువును పరీక్షించాలని, ఒకవేళ సాధ్యం కాని పక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాలో 14 మండలాలలో 6 వేలకు పైగా పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని, ప్రతి గ్రామంలో కనీసం ముగ్గురు ఉన్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇప్పటికైనా మండలాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి తగు జాగ్రత్తలు తీసుకొని గ్రామీణ ప్రజలలో పౌష్టికాహార లోపాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి బండి వెంకట్‌రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి నర్మద, ఎంపీపి గుగులోతు పద్మావతి, సర్పంచ్ నూతక్కి పద్మా నర్సింహారావు, మండల ప్రత్యేకాధికారి రవీందర్, తహశీల్దారు ఇమ్మాన్యుయల్, ఎంపీడీవో సరస్వతి, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బజ్జూరి ఉమా పిచ్చిరెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీదేవి, ఎంపీటీసి చిన్నం భాస్కర్, ఆత్మ చైర్మన్ లాలయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రమేష్, సిడిపివోలు, అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలు విజ్ఞానాన్ని
# అందించే భాండాగారాలు
### జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, నవంబర్ 18, ప్రభాతవార్త:** సమాజంలో ప్రతి ఒక్కరికి విజ్ఞానాన్ని అందించే గ్రంధాలయాలు భాండాగారాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంధాలయంలో నవంబర్ 14 నుండి 20 వరకు నిర్వహించే 55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా గేయ, గీతాల, పాటల పోటీల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. శశాంక పాల్గొని సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో పుస్తక పఠనం పట్ల అభిరుచి పెంచడం కోసం చేపడుతున్న కార్యకలాపాలు మెరుగ్గా ఉండాలన్నారు. విద్యార్థి దశలో పాఠ్యపుస్తకాలకు పరిమితమవుతున్నామని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇతర పుస్తకాలలో చదవడం ద్వారా జ్ఞానం సముపార్జించుకోవచ్చున్నారు. జిల్లాలో వివిధ మండలాలలో గుర్తించిన 11 గ్రంధాలయాలను అన్ని సౌకర్యాలతో అభివృద్ధి పరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, పాలక మండలి సభ్యులు నిమ్మల శ్రీనివాస్, పెద్ది సైదులు, కందుల ప్రేమ్ కుమార్, వివిధ పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జంతుశాస్త్ర విభాగ
# పరిశోధకురాలు పొలసాని వీణకు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :**



కేయూ జంతుశాస్త్ర విభాగ పరిశోధకురాలు పొలసాని వీణకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ పొలసాని వీణ స్టడీస్ ఆన్ ఫిష్ ఫౌన ఆఫ్ సర్టెన్‌లేక్స్ ఇన్ రిలేషన్ టు సీజనల్ వేరియేషన్స్ ఆఫ్ థైర్ ప్రొడక్టివిటి అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య జి.బెనర్జి పర్యవేక్షణలో పూర్తిచేశారు. వరంగల్‌కు చెందిన డాక్టర్ పొలసాని వీణ ప్రస్తుతం టీఎస్‌డబ్ల్యుఆర్‌డీసీ వరంగల్‌నందు జంతుశాస్త్ర విభాగంలో సహాయ అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు. పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

### పొలిటికల్‌సైన్స్ విభాగ పరిశోధకుడు బదవాత్ రాజుకు డాక్టరేట్

కేయూ పొలిటికల్ సైన్స్ విభాగ పరిశోధకకుడు బదవాత్‌రాజుకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ రాజు ట్రైబల్ డెవలప్‌మెంట్ పాలసీ ఇన్ వరంగల్ అండ్ ఖమ్మం డిస్ట్రిక్ట్ విత్ రెఫరెన్స్ టు వాటర్ సప్లయ్ అండ్ సానిటేషన్ పాలసీస్-ఎ స్టడీ అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య సిహెచ్.దినేష్‌కుమార్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు ఆయనను అభినందించారు.

# బార్లను తలదన్నేలా వైన్స్‌లలో సిట్టింగులు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ మహానగర పరిధిలో మెయిన్ రోడ్డు పరిధిలో, నగర శివార్లలో ఉన్న వైన్స్ దుకాణాలలో బారులకు ఏమాత్రం తీసిపోకుండా మందుబాబులకు దర్జాగా సిట్టింగులే కాకుండా వైన్స్‌ల ముందే విచ్చలవిడిగా మద్యం సేవిస్తున్న పట్టించుకోకుండా ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ స్థలాలు కూడా లేకుండా, రోడ్లపై క్యాంటీన్‌లలో శుభ్రత ప్రమాణాలను గాలికి వదిలేసి వివిధ రకాల నాసిరకం నూనెలతో తినుబండారాల తయారీతో క్యాంటీన్లను నడుపుతూ బార్లకు ఏమాత్రం తీసిపోకుండా మందుబాబులకు అసౌకర్యం కలగకుండా సిట్టింగులను ఏర్పాటు చేయడంతో పాటు కొన్ని చోట్ల నరంలోనే కాక నగరశివార్లలోని ఆయా వైన్స్‌లలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగిస్తున్న జీడబ్ల్యూఎంసీ సంబంధిత అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. నగరంలోకొన్ని చోట్ల రోడ్ల మీదనే అడ్డదిడ్డంగా వాహనాలు గంటల తరబడి పార్కింగ్ చేయడం వల్ల స్థానికులకు, వాహనదారులకు వచ్చిపోయే వారికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయాలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తెలిసిన విషయమే కాదని చూసి చూడనట్లు వ్యవహరించడం పరిపాటిగా మారిందని ముఖ్యంగా పలుమార్లు ప్రసార మాధ్యమాల్లో కథనాలు వచ్చినప్పటికీ పట్టించుకోకపోవడం ఆ అధికారులకే చెల్లుతుందని వీరికి తోడు ఉన్నతాధికారులుచూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న తీరును చూసి ప్రజలు నిర్వీర్య పోతున్నారు. నగరంలో కొన్ని చోట్ల మెయిన్ రోడ్డు పరిధిలోని జనావాసాల మధ్య ఆస్పత్రుల పరిధిలో వైన్స్ దుకాణాలు ఉండడం వల్ల

## ఎక్సైజ్ నిబంధనలకు తూట్లు
## కొన్నిచోట్ల నిషేధిత ప్లాస్టిక్ వినియోగం
## చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు



ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న స్పందించకపోవడం పట్ల ప్రజలు అనేక అనుమానాలువ్యక్తం చేస్తున్న మాట వాస్తవం. ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనలను బేఖాతర్ చేస్తున్న వైన్స్ దుకాణాలను సంబంధిత ఉన్నతాధికారులు పర్యవేక్షించి నిబంధనలు పాటించని మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుకుంటున్నారు.






# ఐనవోలు జడ్పీహెచ్ఎస్‌లో కళోత్సవ పోటీలు

**ఐనవోలు,నవంబంర్18,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక శ్రీహర్షుడు అధ్యక్షతన మండల సా ్ది యి కళోత్సవ పోటీలు నిర్వహించారు.మండల పరిధిలోని పది పాఠశాలల విద్యార్థినిలు ఈ పోటీల్లో పాల్గొన్నారు.కళోత్సవ కార్యక్రమంలో భాగంగా పాటలు,ఫోక్ డాన్స్,క్లాసికల్ డాన్స్,డ్రామా పోటీలు నిర్వహించారు.అందులో పాటల పోటీల్లో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల నుండి కే.సంకీర్తన,పున్నేలు ఏకశిల పాఠశాల నుండి ఆర్.ఆశ్రితలు పాల్గొని విజేతలుగా నిలిచారు.ఐనవోలు,వెంకటాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి టి.హరి ్త,ఎన్.రక్షితలు ఫోక్ డాన్స్ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ చాటారు.క్లాసికల్ డాన్స్ పోటీల్లో కేజీబీవి,ఏకశిల పాఠశాలల నుండి కే.వైష్ణవి,సాయి హషితలు గెలిచారు.కేజీబీవి,వెంకటాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలల నుండి అనుష్క,ఎం.వైష్ణవిలు డ్రామా పోటీల్లో గెలుపొందారు.ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినిలకు ఈ నెల 22,23,24 తేదీల్లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్,రామకృష్ణ,కేజీబీవి స్పెషల్ ఆఫీసర్ కోటగిరి



సునిత, ఉపాధ్యాయులు ఎల్లయ్య, సోమయ్య, రాజిరెడ్డి, సారయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సిఆర్‌పి ఎం.రాజ్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.